

నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..
జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు..
- డా॥ బీఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం
పవర్
అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 80 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (06-02-2022) | పేజీలు : 12


# వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను వంచించింది

## జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్



**అమరావతి - హైదరాబాద్ (జనస్వరం) :** అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తాం... ఏ ప్రభుత్వం చేయని విధంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన వైసీపీ ఇప్పుడు మాట తప్పింది. ఆనాడు ఉద్యోగులకు హామీ ఇచ్చిన నాయకులు ఈనాడు మాట మార్చడం సబబు కాదు. అధికారంలోకి రావడానికి ఒక మాట, అధికారంలోకి వచ్చాకా మరో మాట మాట్లాడం మోసపూరిత చర్యగానే జనసేన భావిస్తోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంగాలి, కానీ అందుకు విరుద్ధంగా జీతాలు తగ్గించడం ఉద్యోగులను వంచనకు గురి చేయడమేనని అన్నారు. మండుటెండలో నిలబడి లక్షలాది మంది ఉద్యోగులు నిరసన తెలపడం చాలా బాధ కలిగించింది. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసిన పాపానికి వందల మందిని అరెస్టులు చేయడం, లాఠీ చార్జ్ చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతి ఉద్యోగీ పీఆర్సీ ద్వారా జీతం పెరుగుతుందని భావిస్తారు. అందుకు అనుగుణంగా పిల్లల చదువుల ఖర్చు, ఇతర ఖర్చులకు ఒక బడ్జెట్ వేసుకుం టారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా ఉద్యో గుల బాధలు తెలుసు. ఈ రోజున వైసీపీ నాయకుల ఆదాయం మూడు రెట్లు పెరిగితే, ఉద్యోగుల జీతాలు 30 శాతం తగ్గాయి. అధికారంలోకి వచ్చేందుకు సీపీఎస్ రద్దు చేస్తాం, జీతాలు పెంచుతామన్నారు. ఇప్పుడు అడిగితే అప్పుడు తగిన అవగాహన లేకుండా చెప్పాం అని అంటున్నారు. ఇది కచ్చితంగా ఉద్యోగులను మోసపుచ్చడమే" అని అన్నారు.

**ఉద్యోగులను చర్చల పేరుతో అవమానించారు**

"వివిధ శ్లాబులుగా ఉన్న హెచ్ఆర్ఏను రెండు శ్లాబులకు కుదించడం వల్లే ఒక్కొక్కరికీ రూ.5 వేలు నుంచి రూ.8 వేలు వరకు జీతం తగ్గిందని ఉద్యోగులు చెబుతున్నారు. దీనిపై ఉద్యోగులు పలుసార్లు విన్నవించుకున్నారు. సంబంధిత మంత్రులు కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం, చర్చలకు పిలిచి అర్ధరాత్రి వరకు వెయిట్ చేయించడం, అవమానించేలా మాట్లాడం వల్లే ఈ రోజు లక్షలాది మంది ఉద్యోగులు రోడ్లు మీదకు వచ్చారు. ఉద్యోగులను చర్చల పేరుతో పిలిచి అవమానించారు. ఉద్యోగుల నిరసనకు కారణం ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే" అని అన్నారు.

"ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల కష్టాలు నాకు బాగా తెలుసు. దీని గురించి ముందే స్పందిద్దామని అనుకున్నాను కానీ, ప్రభుత్వంతో చర్చలు జరిపిన ఉద్యోగ సంఘాల నాయకులు వేరే రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేయదలుచుకోలేదని చెప్పడంతో ఒక అడుగు వెనక్కి తగ్గాను. ఉద్యోగులు అడిగినప్పుడు మాత్రం కచ్చితంగా మద్దతు ఇవ్వాలని మా

మిగతా 2లో...

### యువశక్తిని రాజకీయశక్తిగా మార్చడమే
# జనసేన పార్టీ లక్ష్యం

- ప్రజలకి పవన్ కళ్యాణ్‌కి మధ్య వారధి జనసైనికులు
- వారిని భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దడమే ముందున్న సవాలు
- గంగాధర నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్




**వెదురుకుప్పం, (జనస్వరం) :** మండలంలోని ఆళ్లమడుగు గ్రామంలో అనారోగ్య రీత్యా మృతిచెందిన జ్యోతి, కేశవుల భౌతికకాయానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువశక్తిని రాజకీయశక్తిగా మార్చడమే జనసేన పార్టీ లక్ష్యమని, ప్రజలకి పవన్ కళ్యాణ్‌కి మధ్య వారధి జన సైనికులే అని అభివర్ణించారు. వారిని భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దడమే ముందున్న సవాల్ అని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా కామసాని సతీష్ జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి, పవన్ కళ్యాణ్ మాత్రమే ఈ రాష్ట్రానికి సరైన

మిగతా 2లో...


గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు అందించాలి 4

అస్సాం మృతి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి 5

అరకును జిల్లాగా ప్రకటించాలి 6

జగన్ ఇలాకాలో కాటమరాయుడు 7


# దీక్షిత కుటుంబ సభ్యులను పరామర్శించిన పోతిన మహేష్

- రాజకీయాలు మాని నిందితుడికి శిక్ష పడే దారి చూడాలి
- తొమ్మిదో తరగతి విద్యార్థిని వేధింపులు తాళలేక బలవన్మరం చేసుకోవడం అత్యంత బాధాకరం.
- ఆత్మహత్యకు కారణమైన వినోద్ జైన్ ని కఠినంగా శిక్షించాలి.
- దిశ చట్టం ప్రకారం 21 రోజుల్లో శిక్ష పడాలి..
- మహిళలను వేధించిన మృగాళ్ల శిక్షించడంలో ప్రభుత్వం అనేక సార్లు వైఫల్యం చెందింది.
- వైసీపీ ప్రభుత్వం మాటలకే పరిమితం, ప్రచార ఆర్భాటం తప్ప మహిళలకు న్యాయం చేసిన దాఖలాలు లేవు.
- ఇప్పటికైనా రాజకీయలు మాని నిందితులకు 21 రోజుల్లోనే శిక్ష పడేలా చూడాలి.

మిగతా 3లో...

### దుర్గాడ మిర్చి రైతులకు అండగా
# జనసేన పార్టీ

- ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్
- జనసేన తరఫున పిఠాపురం నియోజకవర్గ ఎండిఓకి, అగ్రికల్చర్ అధికారికి వినతి పత్రం అందజేత
- పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి

మిగతా 3లో...



## ధర్మవరం రెవెన్యూ డివిజన్ ను కొనసాగించాలి
### ఆర్డీఓకు వినతిపత్రాన్ని అందజేత



**ధర్మవరం, (జనస్వరం) :** జిల్లాలో ఏడు దశాబ్దాలుగా ఉన్న ధర్మవరం రెవెన్యూ డివిజన్ ను రద్దు చేసి కొత్త జిల్లాల పునర్వి భజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు కానున్న పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ లోకి విలీనం చేస్తూ ధర్మవరంలో రెవెన్యూ డివిజన్‌ను తొలగించి చేనేత వ్యవస్థకు, రైతాంగానికి అన్యాయం చేయాలని ఈ వైసీపీ ప్రభుత్వం చూస్తుంది. దీన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ వెంటనే ధర్మవరం రెవెన్యూ డివిజన్‌ను పునరుద్ధరించవలసినదిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్త లు కోరుతూ నల్ల రిబ్బన్లు ధరించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కి, ధర్మవరం ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్లూరు దాసరి రామాంజనేయులు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, అడ్డగిరి శ్యామ్ కుమార్, మండల కన్వీనర్స్ నాగసుధాకర్ రెడ్డి, పుత్రం శెట్టి రవి, చంద్రబాబునాయుడు,

మిగతా 3లో...

# అన్నపూర్ణ భారతం



ప్రపంచ దేశాల్లోనే అగ్రస్థాయి బియ్యం ఎగుమతిదారుగా థాయ్‌లాండ్ దేశానికి 30 ఏళ్లుగా ఉన్న పేరును భారతదేశం 2012లోనే చెరిపేసి, ఆ స్థానాన్ని భారతదేశం ఆక్రమించింది. ఆ తరవాత ఏడాది నుంచి రెండు, మూడు స్థానాలను వియత్నాం, థాయ్‌లాండ్ దేశాలు తరచూ పంచుకుంటూ వస్తున్నాయి. ఇక్కడ ఆశ్చర్యకరంగా 2020-21 సీజన్ కు సంబంధించి భారత్ నుంచి 70,000 టన్నుల నూకల దిగుమతికి వియత్నాం ఒప్పందం కుదుర్చుకొంది. అసలు 2016-17 నుంచే వియత్నాం నాసిరకం బియ్యాన్ని భారతదేశం నుంచి కొనుగోలు చేసి పశువుల దాణాకు, బీరు తయారీకీ ఉపయోగిస్తోంది. ఈ ఏడాది వియత్నాం నుంచి మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంది. ప్రపంచంలోనే అత్యధికంగా బియ్యం దిగుమతి చేసుకునే చైనా దాదాపు మూడు దశాబ్దాల తరవాత మొదటిసారి 2020 సంవత్సరానికి గాను భారతదేశం నుండి బియ్యాన్ని కొనుగోలు చేసింది. ఇది 2021లో కూడా కొనుగోళ్లు కొనసాగించనుంది. చైనాకు లక్ష టన్నుల నూకల ఎగుమతికి ఒప్పందాలు కుదిరాయి. చైనా సాధారణంగా భారతీయ బియ్యం నాణ్యతకు ఎప్పుడు వంకలు పెడుతూ పాకిస్థాన్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్‌ల నుంచి దిగుమతి చేసుకొంటూ ఉండేది. కానీ కరోనా కాలంలో ఈ ఏడాది చైనాలో బియ్యానికి బాగా కొరత ఏర్పడటంతో మన బియ్యాన్ని కొనక తప్పనీ పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు పోయిన ఏడాది జులైలో యాంగ్ట్సే నదికి తీవ్రస్థాయి వరదలు రావడంతో చైనాలో కోటీ 30 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి ఒక అంచనా. దానికితోడు దరిమిలా మిడతల దండు దాడి వచ్చిపడింది. మరోవైపు చైనాలో ఆహార వృథా కూడా రోజురోజుకీ ఎక్కువవుతూ వస్తోంది. ఇది చాలదన్నట్లు 3.7 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు పారిశ్రామికీకరణ, పట్టణీకరణ సతరించుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చైనా ఆహార భద్రత కోసం భారతదేశం నుంచి బియ్యాన్ని కొనక తప్పడం లేదు.

**వాతావరణ పరిస్థితి మరియు కరోనా ఆంక్షలు :**

ఇతర దేశాల్లో వాతావరణ పరిస్థితులతో పోలిస్తే, భారతదేశంలో పంట సాగుకు సరిపడ విస్తారమైన వర్షాలు కురిసి వరి పంట విరగపండినందువల్ల, గత ఏడాది నవంబరు నాటికే 70 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయగలిగింది. పొరుగునే ఉన్న బంగ్లాదేశ్‌లో అకాల వర్షాలు, వరదల వల్ల వరి పంట దెబ్బతిని బియ్యం ధరలు పెరిగిపోవడంతో భారత్ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసి అక్కడి ధరల స్థిరీకరణకు తోడ్పడింది. ఇది భారతదేశం - బంగ్లాదేశ్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం ప్రకారం జరిగిన ఎగుమతి. భారత్, సింగపూర్‌ల నుంచి మరో రెండున్నర లక్షల టన్నుల బియ్యం కొనాలని నిర్ణయించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం, బియ్యం దిగుమతులపై సుంకాన్ని 62.5 శాతం నుంచి 25 శాతానికి తగ్గించింది. దీంతో బంగ్లాదేశ్ కు ఎగుమతులు పెంచడానికి భారతీయ సరఫరాదారులు సిద్ధమవుతున్నారు. 2020-21 సీజను ముగిసేసరికి భారత్ నుంచి మొత్తం బియ్యం ఎగుమతులు కోటి టన్నులకు చేరతాయని, అఖిల భారత బియ్యం ఎగుమతిదారుల సంఘం (ఐరియా) అధ్యక్షుడు బి.కృష్ణారావు గారి ప్రకారం ఒక అంచనా. ఈ కోటి టన్నులూ ఎగుమతి కూడా సాధారణ బియ్యమే తప్ప బాస్మతి రకం కాదు. సీజను ముగిసేనాటికి బాస్మతి, సాధారణ బియ్యం ఎగుమతులు కలిసి మొత్తంకోటి 40 లక్షల టన్నులకు చేరవచ్చనీ ప్రాథమిక అంచనా. ఇతర దేశాలైన థాయ్‌లాండ్, వియత్నాంలకన్నా 10 శాతం తక్కువ ధరకే బాస్మతియేతర బియ్యాన్ని భారతదేశం సరఫరా చేస్తున్నందు వల్ల మన బియ్యానికి ఇతర దేశాల్లో (బంగ్లాదేశ్ లాంటి) గిరాకీ పెరిగిందని కృష్ణారావు గారు వెల్లడించారు.

థాయ్ కరెన్సీ విలువ పెరగడంతో ఆ దేశంలో బియ్యం ఖర్చుతో కూడుకున్నది. అది చాలదన్నట్లు తీవ్ర అనావృష్టి వల్ల పోయిన ఏడాది థాయ్ వరి పంట దెబ్బతిన్నది. దానీతో గత ఏడాది 75 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసిన థాయ్‌లాండ్ ఈ ఏడాది 50 లక్షల టన్నులతో సరిపెట్టుకోవలసి వచ్చింది. కరోనా ఆంక్షల సమయంలో థాయ్‌లాండ్, వియత్నాం బియ్యం ఎగుమతులను నిలిపేయగా, భారతదేశం మాత్రం ఎగుమతులు కొనసాగించి నికరమైన సరఫరాదారుగా పేరుతెచ్చుకొంది. ఇది మరిన్ని ఎగుమతికి సంబంధిన ఆర్డర్లు రావడానికి దోహదపడింది. ఇది మరిన్ని ఎగుమతికి సంబంధిన ఆర్డర్లు రావడానికి దోహదపడింది.

ఈసారి థాయ్‌లాండ్ లాంటి దేశం మలేసియా, ఇండొనేసియాలూ నుంచి కాకుండా భారత్ నుంచి బియ్యం కొంటుంది. ఇలా తూర్పు ఆసియాతో పాటు గల్ఫ్, ఆఫ్రికా దేశాలకూ బియ్యం అందించడం ద్వారా భారత్ కరోన కాలంలో ప్రపంచ ఆహార భద్రతకు భరోసాదారుగా నిలిచింది. ఒక సర్వే ప్రకారం ప్రపంచ బియ్యం అవసరాలలో 32 శాతాన్ని ఒక్క భారతదేశమే తీరుస్తోంది. కరోనా సంక్షోభ కాలంలో ఆదాయాలు తగ్గి, సరఫరాకు సంబంధించి అనేక మార్గాలు మూతపడటం వలన ఆఫ్రికా దేశాల్లో ఆకలి కేకలు పెరిగాయి. ఈ దేశాల్లోని జనాభా అవసరాలను తీర్చే స్థాయిలో ఆహారోత్పత్తి అధికమవడం లేదు. భారతదేశం సరసమైన ధరలకు బియ్యం ఎగుమతి చేసి ఆఫ్రికాను ఆదుకొంటోంది. ప్రస్తుతం కంటైనర్ల కొరత లేకపోతే భారతదేశం మరింతగా బియ్యాన్ని ఎగుమతి చేసి ఉండేది అని ఒక అభిప్రాయం. కంటైనర్లు దొరక్కపోవడంతో భారత రేవుల్లో రవాణా నౌకలు బియ్యం లోడు చేసుకోవడానికి ఇంచుమించు నాలుగు వారాలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి.

**ప్రపంచ దేశాలను మరోసారి అన్నపూర్ణగా ఆదుకుంటున్న భారతదేశం :**

ప్రస్తుతం భారత దేశంలో ఆహార ధాన్యాలు అపార నిల్వలు ఉన్నాయి. బియ్యం, గోధుమ బఫర్ నిల్వలు ఉండాల్సిన దానికన్నా మూడురెట్లు ఎక్కువ ఉన్నాయి. కొన్నిచోట్ల ఎలుకలు తినివేయడం

## ఎడిటోరియల్

వలన, మరికొన్ని చోట్ల మనుషులు దొంగిలించడం ద్వారా లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ప్రభుత్వ గోదాముల నుంచి తరిగిపోతున్నాయి. ప్రస్తుత సమయంలో ఆహార ధాన్యాల ఎగుమతిని ఎక్కువ చేసి.. వాటి యొక్క వృథాను, చోరీని అరికట్టి తద్వారా అమూల్యమైన విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు.

మాజీ ప్రధాని వాజ్‌పేయీ గారి హయాములో 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతి చేసిన భారత్, ఈ ఏడాది 1.4 కోట్ల టన్నుల బియ్యంతోపాటు 18 లక్షల టన్నుల గోధుమలనూ ఎగుమతి చేయనుందని అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ఒక అంచనా. లాభదాయక మార్గాల్లో ఆహార ధాన్యాలను ఎగుమతి చేసి వాటి కొండను కరిగించకపోతే వృథా ఎక్కువవుతుంది. నీటిని అధిక శాతం తీసుకునే వరి, గోధుమల నుంచి రైతులను అధిక ధరలను ఇచ్చే, ప్రపంచ మార్కెట్లల్లో డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయల సాగు వైపు క్రమంగా మళ్లించడం ద్వారా ప్రస్తుతం ఉన్న బఫర్ నిల్వలను మనకి సరిపడ స్థాయికి తీసుకురావొచ్చు. ఆహార ధాన్యాల ఎగుమతులు, అమ్మకాల ద్వారా 1,50,000 కోట్ల రూపాయలు ఆర్జించవచ్చు, అలాగే రవాణా ఖర్చుల్లో రూ.20,000 కోట్లు ఆదా చేయవచ్చు. ఇలా వచ్చిన నిధులను ఇతర వ్యవసాయ సరకుల ధరల స్థిరీకరణ నిధిగా వినియోగిస్తే, పంటలు పండించే రైతులతో పాటు వినియోగదారులు కూడా లాభం చేకూరుతుంది.

**ప్రపంచ దేశాల తీరు :**

గత ఏడాది ఆసియాలోని అత్యధికంగా బియ్యం ఎగుమతి దేశాల్లో అనేక కారణాల వల్ల ఉత్పత్తి తగ్గిపోవడమే కాదు, కరోనా వల్ల నౌకా రవాణా దెబ్బతిని ఎగుమతులకు విఘాతం ఏర్పడింది. కరోనా ఆంక్షల సమయంలో తమ జనాభా అవసరాల కోసం థాయ్‌లాండ్, వియత్నాం బియ్యం నిల్వలను పెంచుకోవడం వల్ల కూడా ఎగుమతులు తగ్గాయి. గత ఏడాది వియత్నాం 2,70,000 టన్నుల బియ్యాన్ని నిల్వ చేసుకోనున్నట్లు ప్రకటించింది. ఇతర దేశాలూ ఇదే విధంగా ఆలోచిస్తున్నందు వల్ల 2020-21లో ప్రపంచంలో బియ్యం నిల్వలు 17.82 కోట్ల టన్నులకు చేరనున్నాయని అమెరికా వ్యవసాయ శాఖ అంచనా. ఇతర దేశాలు బియ్యం నిల్వల సమీకరణ కోసం, భారతదేశం నుంచి బియ్యం దిగుమతి చేసుకోవడం ఎక్కువైంది.

గత ఎన్నో ఏళ్లుగా భారతదేశం ప్రపంచ దేశాలకు అన్నపూర్ణ దేశంగా పేరు గాంచింది అంటే అతియోశక్తి కాదు. అన్ని దేశాలకు ఆహార పదార్థాలను రవాణా చేస్తూ మంచి పేరుని గడించింది. పురాణాల్లో కూడా భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉంది. చరిత్ర పుటల్లో కూడా భారతదేశం అన్నపూర్ణ దేశంగా పేరుగాంచింది. అలాంటి పేరును మనం భావితరాలకు అందించాలంటే మనం మన దేశ వ్యవసాయాన్ని కాపాడుకోవాలి.

Written By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ : @KPR_india

**(మొదటి పేజీ తరువాయి)**

## వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను వంచించింది

పార్టీ నాయకులకు కూడా చెప్పాను. జనసేన నాయకులకు, శ్రేణు లకు, జనసైనికులకు కూడా చెబుతున్నాం... ఉద్యోగులకు మద్దతుగా ఉండాలని" అని అన్నారు.

**సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరగాలి**

వైసీపీ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకో వాలి. ఉద్యోగులు, ఎన్‌జిఓలు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు తమ డిమాండ్ల కోసం సమ్మెకు సన్నద్ధం అవుతున్నారు. ఉద్యో గుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం సుహృద్భావ వాతావరణంలో చర్చలు చేపట్టాలి. ఉద్యోగులను అవమానించేలా, రెచ్చెగొట్టేలా మాట్లాడకూడదు. వారి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలి. ఉద్యోగుల నిరసనకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

### యువశక్తిని రాజకీయశక్తిగా మార్చడమే

## జనసేన పార్టీ లక్ష్యం

దిక్సూచని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయనే అని, ఆయన పాలనలో మాత్రమే కుల&, మతం, ప్రాంతం భాషా భేదాభిప్రాయాలు లేకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు. యువత ప్రత్యేకంగా రాజకీయాల్లోకి రావాలని, అణగారిన ప్రజలు అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, గ్రామాల్లో సర్వ రంగ సమగ్ర అభివృద్ధి జరగాలని, పట్టణాల్లో విశేషమైన ప్రగతి జరగాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఐదు వందల మంది జనసైనికులను క్రియాశీలక సభ్యులు గుర్తించి, వారికి రాజకీయ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి అద్భుతమైన నాయకత్వ పటిమ గల గొప్ప నాయకులుగా తయారు చేసి ఈ నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసి, వారిచేత మహోన్నతమైన కార్యాలు చేసేటట్లు, బాధ్యతను తీసుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 72 సంవత్సరాల కాలంలో మునుపెన్నడూ జరగని, ఏ నాయకుడూ చేయని మంచి పనులు ప్రజలకు చేసే విధంగా నాయకులను తయారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, మధు రెడ్డి, గిరి, శరత్, జనార్దన్, వాసు, కోదండన్, జనసైనికులు పాల్గొన్నారు.

# దీక్షిత కుటుంబ సభ్యులను పరామర్శించిన పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** దీక్షిత కుటుంబ సభ్యులను జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మరణించిన దీక్షిత తల్లిదండ్రులు ఆవేదన వర్ణనాతీతమన్నారు. అధ్యాపకురాలు అయినా దీక్షిత తల్లి తన కూతుర్ని కాపాడుకోలేక పోయానని ఇలాంటి కష్టం దారుణం మరెవ్వరికీ జరగకూడదని, వినోద్ జైన్ కు కఠిన శిక్ష పడే అంత వరకూ పోరాడాలని అందుకు అండగా నిలబడాలని మహేష్‌కు తెలియజేశారు. రాజకీయాలు మాని నిందితుడికి శిక్ష పడే దారి చూడాలని ఆయన కోరారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని వేధింపులు తాళలేక బలవన్మరణం చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆత్మహత్యకు కారణమైన వినోద్ జైన్ ని కఠినంగా శిక్షించాలి. దిశ చట్టం ప్రకారం 21 రోజుల్లో శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు. మహిళలను వేధించిన మృగాళ్ల శిక్షించడంలో ప్రభుత్వం అనేక సార్లు వైఫల్యం చెందిందని మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం మాటలకే పరిమితమని, ప్రచార ఆర్భాటం తప్ప మహిళలకు న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా రాజకీయలు మాని నిందితులకు 21 రోజు ల్లోనే శిక్ష పడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుర్గాడ మిర్చి రైతులకు అండగా జనసేన పార్టీ

**పిఠాపురం, (జనస్వరం) :** నియోజవర్గంలోని గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామాల్లో వైరస్ తెగుళ్ళుకు దెబ్బతిన్న పచ్చి మిర్చి, ఉల్లిచ కొబ్బరి తదితర పంటలను పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి, జనసేన నాయకులు జనసైనికులు పలువురు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని, పంట చేతికందే సమయంలో వైరస్ తెగుళ్ల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. సుమారు 800 ఎకరాలలో మిర్చి తోటలో రసం పీల్చే పురుగులు (పేనుబంక) వలనపై ముడత, మొత్తం పూత పిందు మొత్తం రాలిపోతున్నాయి. దీనితో రైతులకు 1ఎకరానికి 1లక్ష వరకు పెట్టుబడి నష్టం వచ్చింది. రైతులకు 2లక్షలు నుండి 3 లక్షలు వరకు ఆదాయం పోయింది. కాబట్టి దీన్ని విపత్తు గా భావించి నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. పచ్చి మిర్చి పంటలు నష్టపోయిన రైతులకు పంట ఖర్చుల అంచనా ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. అలాగే పంటల బీమా పథకం కింద వెంటనే రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం నష్టపరిహారంపై ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. పంట నష్టం అంచనాలను వెంటనే తయారుచేసి రైతుల నష్టపరిహార జాబితాలను ఉన్న తాధికారులకు పంపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని వారు కోరారు. నెల రోజుల నుంచి మిర్చి రైతులు పంట నష్టానికి గురయ్యారు పంట చేతికి వచ్చే సమయానికి పంటకి వైరస్ తెల్ల నల్ల పేను పురుగులు బట్టి పంట నష్టం కలిగించిందని దీనికి వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన న్యాయం చేయాలని రైతులంటే దేశానికే వెన్నుముక అటువంటి రైతులను ఆదుకోవాలని రైతులు కష్టాలు పట్టించుకోండి ఈ రైతులకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని తెలియజేసారు. మండల ఎండివోకు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ స్పందనలో కూడా జనసేన పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. అలాగే రెండు మూడు రోజుల్లో గౌరవనీయులైన కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసే పిఠాపురం నుంచి కాకినాడ కలెక్టర్ కార్యాలయంకు రైతులతో కలిసి జనసైనికులు నాయకులు వీర మహిళలతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా పాదయాత్ర చేపట్టి కలెక్టర్ వారికి దుర్గాడ మిర్చి రైతుల ఇబ్బందులు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మా జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, జిల్లా ఇంఛార్జ్‌లు, జిల్లా కార్యవర్గం సభ్యులు, జనసైనికులు నాయకుల వీర మహిళలు పాల్గొంటారని మీడియాకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల అధ్యక్షులు అమరది వల్లి రామకృష్ణ, జిల్లా కార్యదర్శిలు మొగిలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, యు కొత్తపల్లి మండల అధ్యక్షులు పట్టా శివ, జనసేన వీర మహిళ తోలేటి శిరీష, జనసేన నాయకులు ఇంటి వీరబాబు, రావుల వీరభద్రరావు, కొప్పున రమేష్, పెనుకొండ వెంకటేశ్వరరావు, కీర్తి చంటి, పుణ్యవంతులు మూర్తి, సూర్నీడి శ్రీను, వీర మహిళలు కేతినిడి గౌరీ నాగలక్ష్మి, వినుకొండ అమ్మాజీ, సి.హెచ్ శిరీష, దొడ్డి దుర్గ ప్రసాద్, కర్రీ హరిబాబు, యండ్రపు శ్రీనివాస్, మేళం బాబీ, చెప్పుల నాని, జోతుల గణేష్, వెలుగుల లక్ష్మణ్, శాఖ సురేష్, నాగల పేరయ్య, గుర్ర బుచ్చిరాజు, అడపా వెంకన్న, ఎన్. సత్తయ్య, మురళిశెట్టి రాజు, ఆకుల వీరబాబు, ఇంటి సత్యనారాయణ, శాఖ వేగిలయ్య, జనసై నికులు నాయకులు వీర మహిళలు మరియు దుర్గాడ రైతన్నలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మరోసారి ఘోరంగా విఫలమైంది

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాన్ని రాష్ట్రాల తీసుకునే అవకాశం రాష్ట్రాలకు మేలు చేస్తుంది. ముఖ్యంగా ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఉపయుక్తంగా ఉంటుంది. అయితే ఆదాయపు పన్ను పరిమితి ఈసారి బడ్జెట్లో పెంచుతారని ఎదురుచూసిన ఉద్యోగులు నిరాశకు గురయ్యారు. బడుగు బలహీన వర్గా ల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు చేసుంటే బాగుండేదని జనసేన భావిస్తోంది.

## దివ్యాంగుల కుటుంబాలకి ఉచిత గ్యాస్ ఇవ్వాలి

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు

**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్ చాలి చాలకుండా ఇబ్బంది పడుతున్నారని, వారికి జీవనం గడవడం కష్టంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు కుటుంబాలకి సంవత్సరానికి పది సిలిండర్లు ఉచిత గ్యాస్ ఇవ్వాలని సీఎం జగన్‌ని డిమాండ్ చేశారు. కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు

**మడకశిర, (జనస్వరం) :** అనంతపురం జిల్లా మడకశిర మండలం జనసేన పార్టీ అధ్యక్షులు శివాజీ ఆధ్వర్యంలో మెల్లవాయి పంచాయతీ నుండి పలు గ్రామాల 50 మంది యువకులు జనసేన పార్టీలోకి చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం రేపటి భావితరాల భవిష్యత్ కోసం యువకులే నాంది పలకాలని, పల్లె గ్రామాలే ఈ రాష్ట్రానికి పచ్చ తోరణమని పార్టీ విధి విధానాల గురించి వివరించారు. వాళ్ల మాటలకు ప్రభావితమై జనసేన పార్టీలోకి చేరుతున్నామని యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నారీస్వరం

## ఓ మగువా..!

అవని నుండి అంతరిక్షాన్ని చేరి విజయకేతనాలై చరిత్ర సృష్టిస్తున్నా ఏదో ఒక పూట, రోజొక చోట కామాంధుల చేతుల్లో గాయమవుతూ గతంగా మారిపోతున్నాయి ఆడపిల్లల రక్తసిక్త గాధలు. ఎన్నటికీ తీరని ఆత్మ ఘోషలుగా వినపడుతున్నాయి. పుట్టిన నాటి నుండి గిట్టే దాకా తప్పని ఆంక్షలు, కట్టుబాట్లు, సంప్రదాయాలు మాటున ఉంటూనే పెట్టని కోట లాంటి ధైర్యసాహసాలు, ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తూ ఎదుగుదలకు ఎన్నో మెట్లు పేర్చుకుంటూ శిఖరాలను అతివలు అధిరోస్తున్నా సమాజంలో తప్పని లైంగిక వేధింపులు హత్యాచారాల వల్ల దినమొక గండం నూరేళ్ళ ఆయుష్షులా సాగుతోంది ఆడపిల్లల జీవన గమనం. పొత్తిళ్ళలో ఉన్న పాపాయిలు, ముదిమిలో ఉన్న మహిళలు సైతం కామాంధుల దాహానికి బలవుతూనే ఉన్నారు. రక్కసి కోరల్లో చిక్కిఅయినవారికి దక్కకుండా పోతున్నారు. కన్న వారికి కంటి నీరు ధారలుగా గుండె కోతతో గాయాలు కలిగించే ఈ రక్త దాహం ఆగే రోజు రాదేమో ఎన్నో కలలు కలబోసి ఆశలు పంటగా మమకారంతో పెంచుకునే ఇంటి బిడ్డలకు ఊహించని ఉప్పెన వచ్చి ముంచేసినట్లు ఎక్కడ ఎప్పుడు ఎలా ఎదురువుతాయో తెలియని దుర్భర పరిస్థితులను కల్పించే కర్కశ కామాంధులు నివురు కప్పిన నిప్పులా పక్కనే సాధు జంతువు రూపం కప్పుకొని తిరిగే మానవ మృగాలను గుర్తు పట్టలేము. నీచ, నికృష్టమైన ఆలోచనలు నింపుకొని నది వీధుల్లో తిరిగే నరరూప రాక్షసుల ఆనవాళ్లు తెలుసుకోలేము. అమ్మగా, చెల్లిగా, అక్కగా, స్నేహితురాలిగా, భార్యగా ఎన్నో రూపాల్లో ప్రేమను పంచే నెచ్చెలికి ఎన్ని కష్టాలు, ఎన్ని ఎదురీతలు, ఎన్ని గండాలు ఎన్ని అవమానాలు నిత్యం అమ్మతనం మీద జరిగే అకృత్యాల నీడల జాడలేని రోజు చూడమేమో పసితనాన్ని చిధిమేస్తున్న నరరూప రాక్షసుల అరాచకాలు ,అత్యాచార దాడుల వార్తలు వినని రోజు ఉండదేమో. సభ్య సమాజాన్ని పట్టి పీడిస్తున్న చీడలా ఆడపిల్ల మనుగడకు పట్టిన పీడలా దాపురించి దుర్మార్గపు దాష్టిక పాశువిక ఘోరాలు చేస్తూ ఏ చట్టమూ శిక్షించలేని నేరాలుగా ఆడపిల్లను కాపాడలేని చట్టాల వెనుక దాగిన వాస్తవాల మాటున భద్రత లేని సమాజంలో బలి అవుతుంది. ఆడపిల్లల జీవితాలు మాత్రమే అర్ధరాత్రి నడి రోడ్డుమీద అతి కిరాతక అమానుషాలు జరిగితేనో తమ బిడ్డకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేస్తేనో తప్ప ఏ న్యాయం జరగట్లేదు. ఒక్కో సంఘటనలో న్యాయం కోసం సుదీర్ఘ పోరాటం చేస్తూ అలసి సొమ్మసిల్లి పోతున్న కుటుంబాలు ఎన్నో... మహిళలకు భద్రత లేని, అధిక లైంగిక హింస, మహిళల అక్రమ రవాణా లో దేశాల్లో మనం ఒకటో స్థానంలో ఉన్నాం. లింగ వివక్షతలో 3వ స్థానం, మహిళల ఆరోగ్యం విషయంలో 4వ స్థానం, గంటకు 4 అత్యాచారాలు జరుగుతున్నాయని మహిళల పట్ల నేరాలు 83% గా ఉన్నాయని ఓ సర్వే తెలిపింది. చట్టాలు, న్యాయం ధర్మం చెప్పుకోవటానికి బాగుంటాయి కానీ నిజానికి చట్టాలు ఎవరికి వర్తిస్తున్నాయి? ఎవరికి న్యాయం చేస్తున్నాయి? వయసుతో సంబంధం లేకుండా ఇలాంటి దారుణాలు జరుగుతుంటే కళ్ళుండి చూడలేని ధృత రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏం ఉపయోగం రక్షణ కల్పించలేని అధికారం ఎందుకు? న్యాయం చేయలేని చట్టాలు ఎందుకు? అన్నింటిలో సగం అన్నింటలో సమం అని సాధికారత సాధిస్తున్నాం అని చెప్పుకుంటున్నా అడుగడుగునా మహిళల జీవితంలో మగాడు మృగాడుగా తారసపడితే మహిళల భద్రత ప్రశ్న గానే మిగిలిపోవాల్సిందే. రక్షణ అనేది అక్షరాల్లో చూసుకోవాల్సిందే. దిక్కూ దిశా లేని చట్టాలు చేసి చోద్యం చూసే ప్రభుత్వాలు ఉన్నంతకాలం నడిరోడ్డు ఎక్కి ప్రాధేయ పడినా న్యాయం దొరకదు. మాన ప్రాణాలకు నగదు విలువ కట్టి నగుబాటు చేయటం తప్పదు. కుటుంబ వ్యవస్థ లో నేడు స్వేచ్ఛ ఇవ్వటం తో పాటు స్నేహపూర్వకంగా తల్లీ తండ్రులు ఉంటూ ఆ స్వేచ్ఛ దుర్వినియోగం చేయకుండా చూసుకోవాలి. క్రమశిక్షణ, జవాబుదారీ తనం, నైతిక విలువలు నేర్పాలి. చట్టాలు మారాలి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరగా శిక్షలు ఖరారు చేయాలి, న్యాయస్థానం విధించిన శిక్షలు వెంటనే అమలు జరగాలి. నాడైనా నేడైనా లింగవివక్షత, హింస, అత్యాచారాలు మహిళల హక్కులను కాలరాస్తుంటే, అమ్మాయిని 'అమ్మ' గా చూడగలిగే మంచి రోజులు రావాలని కోరుకోవటం తప్ప ఇంకేమి చేయలేని నిస్సహాయులం సగటు మానవులం.

- టీం నారీస్వరం

## లింగపాలెం మండల జనసైనికుల ఆత్మీయ సమావేశం



**పశ్చిమ గోదావరి (జనస్వరం) :** లింగపాలెం మండల జనసైనికులు జనసేన పార్టీ బలోపేతదిశగా చేసేందుకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నూతన సంవత్సర క్యాలండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చింతలపూడి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, సంయుక్త కార్యదర్శి తూము విజయ్ కుమార్ జనసైనికులని ఉద్దేశించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్క జనసైనికుడు కృషిచేయాలని సూచించారు. అలాగే పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమం తదనంతరం క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## చిత్తూరుజిల్లాకు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి పేరు పెట్టాలి

### జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్

**చిత్తూరు (జనస్వరం) :** కార్వేటినగరం మండల కేంద్రంలో జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతుడైన సాహితీవేత్త, విద్యావేత్త, పండితుడు, వక్త, రచయిత, హేతువాది. ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడు. ఆంధ్రభాషాభిరంజని సంఘంలో చురుకైన పాత్ర పోషించి, గైక్వాడ్ స్ఫూర్తితో అమెరికాలో విద్యాభ్యాసం చేసి, అక్కడినుంచి తిరిగి వచ్చిన తర్వాత బరోడా కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేసి, మైసూరులో విద్యాశాఖలో విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా వ్యవహరించి, ఆజన్మాంతం బ్రహ్మచారిగా జీవించి కవిత్వతత్వ విచారం, అర్థశాస్త్రం, ముసలమ్మ మరణం రాసిన, చిత్తూరు వాసి డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి పేరును చిత్తూరు జిల్లాకి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. దామోదరం సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండో సీఎం, తొలి దళిత ముఖ్యమంత్రి, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించారు, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అవడం కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రెసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. అందుకే దామోదరం సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని తెలిపారు. అనేక దేశాల రాజ్యాంగాన్ని ఆధ్యయనం చేసిన అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని అందించారు. తరతరాలుగా బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతకి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తిగా అట్టడుగు నుండి ఆకాశానికి ఎదిగిన నేతగా భారత దేశపు ప్రజల మన్ననలు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును అమలాపురం జిల్లాకు పేరుపెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ పాల్గొన్నారు.



## గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు అందించాలి




విశాఖపట్నం, (జనస్వరం) : విశాఖ గంజాయి హబ్‌గా మారుస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్కే బీచ్ వద్ద "సైకిత శిల్పం" ద్వారా నిరసన కార్యక్రమం చేపట్టిన ధర్మశాల టీం మెంబర్స్. ఈ కార్యక్రమం జనసేన నాయకులు ధర్మేంద్ర, శ్రీకాంత్, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. గంజాయికి యువతలో మరింత అవగాహన పెంచేలా విశాఖ బీచ్‌లో కార్యక్రమాలు చేయాలని భావించారు. ఈ కార్యక్రమానికి ముందుగా పోలీసులు అడ్డుకున్న జనసేన నాయకులు అండగా నిలిచారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా వైసీపీ నాయకులు ప్రభుత్వం కళ్లు తెరిచి గంజాయి సాగును ధ్వంసం చేసి గిరిజన యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని జనసేన పార్టీ తరపున నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పోలీస్ డిపార్ట్మెంట్ వారికి మరింత బలగాలను ఇచ్చి టాస్కోఫోర్స్ ఏర్పాటు చేసి గంజాయి సాగు మీద మరింత కఠినంగా వ్యవహరించి గిరిజన యువతలో చైతన్యం తేవాలని కోరారు. ప్రజలను మరియు ముఖ్యంగా యువతకు అవగాహన అవగాహన కార్యక్రమాల్లో మేధావులు యువత అందరూ పాల్గొని ఈ గంజాయి మహమ్మారిని విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్లో లేకుండా పోరాటం చేయాలని కోరారు. ముక్తకంఠంతో మత్తు వద్దు.. ఆరోగ్యం ముద్దు.. అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్, శివ ప్రసాద్, పీలా రామకృష్ణ, పెతకంశెట్టి శ్యామ్, జననేతలు, వీర మహిళలు అమరాపు దుర్గ, కళ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

### కృష్ణా జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్



జగ్గయ్యపేట, (జనస్వరం) : కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు గ్రామంలో కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ సమక్షంలో జనసేన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని, మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరు ప్రతి జనసైనికుడిని కలుపుకుని వెళ్తూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఇద్దరిని లయర్‌లుగా నియమిస్తామని, వారు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శిలు పండమనేని శ్రీనివాస్, బత్తిన హరి రాం, జిల్లా కార్యదర్శి మనుబోలు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని, మీకు అన్ని విధాలుగా జిల్లా టీం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతలు నచ్చి 20 మంది యువకులు జిల్లా టీం వారి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిసా మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, పుట్ట స్వరూప మండల అధ్యక్షులు తులసి బ్రహ్మమ్, తునికిపాటి శివ, రేగండ్ల వెంకటరామయ్య, పార్టీ శ్రేణులు వీరమహిళలు పాల్గొన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం



**ఉరవకొండ, (జనస్వరం) :** నియోజకవర్గంలోని బెళుగుప్ప మండలం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో బెళుగుప్ప మండల అధ్యక్షుడు కాసంశెట్టి సుధీర్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు చేసి జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక బెళుగుప్ప జనసేన పార్టీ మండల సభ్యుల సమక్షంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా కష్టపడే నిస్వార్థ జనసైనికులకు పార్టీ కార్యవర్గ కమిటీలో పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కమిటీ సభ్యులందరూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఆ సమస్యల పరిష్కారం దిశగా ప్రజాక్షేత్రంలో జనసైనికులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తూ ప్రజలకు మరింత దగ్గరవుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, మండల కమిటీ సభ్యులతో పాటు పలువురు నాయకులు, నిస్వార్థ జనసైనికులు, అజయ్, రామాంజి, నాని, మధు, కృష్ణ, తిప్పయ్య, అజయ్, శీనా, ప్రకాష్, యాదవ్ సురేష్, మోహన్, సురేష్, మారుతీ, హనుమంతురాయుడు, శివ ప్రసాద్, పాల్గొన్నారు.

## నరవ పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాలు పునరుద్ధరించాలి

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**పెందుర్తి, (జనస్వరం) :** 88 వార్డ్, నరవ గ్రామం, పెందుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మౌలిక సదుపాయాలు పునరుద్ధరించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ 4 నెలల నుండి నరవ పీహెచ్‌సీకి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండా, ప్రజల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టడం లేదని, మా దౌర్భాగ్యం ఏంటంటే మేము కొత్తగా ప్రభుత్వాన్ని ఏమీ అడగలేదని, ఉన్నవాటిని ల్యాబ్, స్టాఫ్, వైద్య పరికరాలను పునరుద్ధరించాలని కోరుకుంటున్నామని, స్థానిక ఎమ్మెల్యే అన్నమరెడ్డి అదీప్ రాజ్ స్థానిక కార్పొరేటర్ ముత్యాల నాయుడు వైఫల్యం వలన పీహెచ్‌సీకి ఈ దౌర్భాగ్యం పెట్టిందని, వారి తీరుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, మీడియా ప్రతినిధులు కూడా సమస్యను ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకు వచ్చేలాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నా, గోపి, ప్రసాదు, అశోక్, నవీన్, బొడ్డు నాయుడు, గవర శీను, బొబ్బర శ్రీను, లింగం వాసు, ఓమ్మి అప్పలరాజు, ప్రవీణ్, ఇల్లపు నర్సింగరావు, బోండా రవిబాబు, మడక శివ, మరియు జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.



# అస్లాం మృతి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

- నిందితులను తప్పించాలని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అసలు నేరస్తుడు.
- ప్రాథమిక నివేదికలో అస్లాంది సాధారణ మరణం కాదని వైద్య ఆరోగ్య శాఖ నిర్ధారించిందా?
- పోలీస్ శాఖ వారిని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఒత్తిళ్లకు తలొగ్గదని విజ్ఞప్తి చేస్తున్నాం.
- పోలీస్ శాఖ వారు ఈ కేసులో వాస్తవాలను బహిర్గతం చేయాలి.
- ఒక పథకం ప్రకారం ఈ కేసును పక్కదారి పట్టించేందుకు మైనర్ ని ఇన్వాల్వ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- పశ్చిమ నియోజకవర్గంలో గతంలో అన్ని ప్రధాన కేసుల్లో ప్రధాన నిందితులు తప్పించుకున్నారు.
- పోలీస్ శాఖ కేసును పారదర్శకంగా విచారణ చేయాలి
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అస్లాం మృతి కేసులో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మౌనంగా ఎందుకు ఉంటున్నారో సమాధానం చెప్పాలని విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ ఆదివారం డిమాండ్ చేశారు. అస్లాం మృతిపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, ప్రాథమిక నివేదికలో ఇది సాధారణ మరణం కాదని వైద్య ఆరోగ్య శాఖ నివేదిక ఇచ్చిందాని, అయినా అస్లాం మరణం వెనుక ఉన్న నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ కేసులో అసలు నేరస్తుడిని మహేష్ అన్నారు. మంత్రికి కొండపల్లి బుజ్జి ద్వారా రూ.20 లక్షలు ఇస్తే మోసం చేసిన వారిని కాపాడతారా అని ప్రశ్నించారు. అస్లాం మృతి ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, అయినప్పటికీ మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమని, మంత్రి అనుమానితులకు ఈ కేసులో అండగా నిలబడే ప్రయత్నం బలంగా చేయబట్టే అస్లాం మృతి కేసు విషయంపై దోషులను పట్టుకుంటామని, కఠినంగా శిక్షిస్తామనే ప్రకటన కూడా చేయకపోవడం మంత్రి నిజస్వరూపాన్ని బయట పెట్టిందన్నారు. ఈ కేసును ఒక పథకం ప్రకారం పక్కదారి పట్టించే ప్రయత్నం మంత్రి చేస్తున్నారని అందుకే పోలీస్ శాఖపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. మహిళల్ని మాయ మాటలతో మోసం చేసిన వారిని మంత్రి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి సంఘ వ్యతిరేక శక్తులను కాపాడే ప్రయత్నం చేస్తే మంత్రికి తగిన బుద్ధి ప్రజలు చెబుతారన్నారు. పోలీసులు కూడా రాజకీయ ఒత్తిడులకు తలొగ్గద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గతంలో ఇదే తరహాలో మంత్రి ఒత్తిడితో కేసులు పక్కదారి పట్టిన సందర్భాలు ఉన్నాయని, సయ్యద్ అస్లాం కేసులో కూడా అసలు దోషులును తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, మంత్రి గతంలో పశ్చిమ నియోజకవర్గంలోని అనేక ప్రధాన కేసుల్లో దోషులు తప్పించుకున్నారు ఇందులో ఇసుక మాఫియా కేసులో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ సోదరుడు రఘు, భోగవల్లి సత్రం ట్రస్ట్ కేసు విషయంలో మంత్రి ఓఎస్డీ, కోటి రూపాయలు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో వేరే ఖాతాలో జమ చేసి వసూలు చేసిన అంశంలో ఇలా అన్ని ప్రధాన కేసులో మంత్రి పోలీస్ శాఖ వారికి ఒత్తిడి చేసి నిందితులను తప్పించిన దాంట్లో భాగస్వామ్యం ఉన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అస్లాం మృతి కేసులో కూడా అసలు దోషులను మంత్రి తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని,

అనేక కేసులలో వెల్లంపల్లి శ్రీను పోలీసులపై ఒత్తిడి తెచ్చిన మాట వాస్తవం కదా..? అని దుయ్యబట్టారు. ఎటువంటి ఒత్తిడులకు పోలీసు లు లొంగకూడదని, అస్లాం కేసు దర్యాప్తుపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించాలని, ఈ కేసులో ఎటువ ంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా విచారణ చేసి అస్లాం మృతిపై వాస్తవాలను బహిర్గతం చేయాలని పోలీస్ శాఖ వారిని కోరారు. అస్లాం కేసు లో పేరు చెప్పకపోయినా.. కొంతమంది భుజాలు తడుముకుంటున్నారని, అన్వర్ లాంటి వ్యక్తులు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని, పాతబస్తీలో అన్వర్ పేరే.. ప్రధానంగా వినిపిస్తుందని, మహిళలపై దౌర్జన్యం చేసిన కేసులు అన్వర్ పైన ఉన్నాయని, అస్లాం మృతి వెనుక, డబ్బు మాయం వెనుక అన్వర్ పాత్రపై పోలీసులు విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరు ఇప్పటి వరకు ఏ ఒక్క వ్యక్తి పేరు చెప్ప లేదని, కానీ అన్వర్ తానే దోషిననే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేస్తున్నారని, పదేపదే మా మంత్రి మా మంత్రి అన్నారు అంటే అతనికి మంత్రి మద్దతు ఏ స్థాయిలో ఉందో అందరికీ అర్థం అవుతుందని అందుకనే అన్వర్‌కు మంత్రి సపోర్టు ఉందని భావించాలని, సామాజిక మాధయమాల్లో నువ్వు చేసిన వ్యాఖ్యల ఆధారంగా నువ్వే అసలైన నిందితుడు అని అనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంత మంది ప్రజాప్రతినిధులు క్రిమినల్స్ తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారని, ఇది అంత మంచిపద్ధతి కాదన్నారు. అస్లాంకి న్యాయం జరిగే వరకు ఈ కేసుపై మా వంతుగా న్యాయ పోరాటం సాగిస్తామని, అస్లాం అనుమానాస్పద మృతి కేసులో సీఎం జగన్ జోక్యం చేసుకొని అస్లాం మృతి కేసులో దోషులకు శిక్ష పడేల చేయాలని, వెల్లంపల్లి వంటి అవినీతి పరుడిపై జగన్ చర్యలు తీసుకోవాలని మహేష్ డిమాండ్ చేశారు. అందరూ ఐక్యంగా పోరాడి.. అస్లాంను చంపిన వారికి శిక్షలు పడేలా పోరాడాలని, ఈ సంఘటనపై మంత్రి వెల్లంపల్లి స్పందించాలని, మౌనం వీడకపోతే మీరే అసలు నేరస్తుడని నమ్మ్మవలసి వస్తుంది మహేష్ అన్నారు.

## 3వ రోజు నిరవధిక రిలే నిరాహార దీక్ష

**రైల్వేకోడూరు (జనస్వరం) :** అన్నమయ్య నడయాడిన జన్మస్థానం రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రైల్వే కోడూరు జేఏసీ డిమాండ్ చేస్తుంది. ఈ పోరాటానికి జనసేన పార్టీ తరుపున జనసేన నాయకులు మద్దతు ఇచ్చారు. జనసేన నాయకులు మాట్లాడుతూ తీవ్ర నీటి తీవ్రత, సదుపాయాల కొరత ఉన్నటువంటి రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటన చేయడం హాస్యాస్పదమనన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రకటనను వెనక్కి తీసుకొని లక్షలాది మంది మనోభావాల్ని గౌరవిస్తూ రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. అలాగే రైల్వే కోడూరును దశాబ్దాల నాటి డిమాండ్ బాలాజీ జిల్లాలో కలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైల్వేకోడూరు జేఏసీ ప్రభుత్వానికి తెలియజేశారు. మూడో రోజు రిలే దీక్షలో మర్రి రెడ్డిప్రసాద్, ముత్యాల కిశోర్, అంకిశెట్టి మణి, ఉత్తరాది శివకుమార్, నగిరి పాటి మహేష్, అంకిపల్లి అఖిల్ కల్యాణ్, శంకర, సుబ్బారావు, జేఏసీ నాయకులు హేమ రాజు, నవీన్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.





## ఎచ్చెర్లలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

**శ్రీకాకుళం (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు మండల జనసేనపార్టీ బలోపేతంలో భాగంగా తాళ్లవలస పంచాయతీలో పర్యటించి జనసైనుకులతో మమేకమవుతూ సంస్థాగతంగా, పార్టీ బలోపేతం గూర్చి చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను గడప గడపకు ప్రజల్లోకి ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్ళాలో అనే విషయం, క్రియాశీలక సభ్యత్వం గూర్చి చర్చించారు. గ్రామాల్లో ఏవిధంగా సమస్యల మీద ముందుకు వెళ్ళలో దిశా నిర్దేశం చేశారు. అలాగే ప్రతీ గ్రామంలో 2024 నాటికి ఎచ్చెర్ల నియోజకవర్గంలో జనసేన జండా ఎగరవేసే విధంగా ప్రతీ ఒక్కరూ ముందుకు వచ్చి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనసైనుకులు డోర రాజారమేష్, బార్నాల దుర్గారావు, లంక గోపాల్, గొర్లె సూర్యనారాయణ, పవన్, సురేష్ , శ్రీను గ్రామ జనసైనికులు నాయుడు, కోటి, గౌతమ్, పవన్, శంకర్, వెంకటేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జనసేనను పటిష్టం చేయాలి
### అధ్యక్షులు వీరంకి వెంకయ్య

**కృష్ణా (జనస్వరం) :** జనసేన పార్టీ శ్రేణులంతా ప్రణాళికాబద్ధంగా పని చేస్తూ జనసేన పార్టీ జేఏసీని ముందుకు మండలంలోని గ్రామ గ్రామాన ప్రతిష్టవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. మండలంలోని వాడవల్లి గ్రామ కార్యకర్తలతో సమావేశం జరిపారు. సమావేశంలో మండలంలో నెలకొన్న అనేక సమస్యలపై చర్చాంచి, కొత్తపల్లి – నడిపూరు రహదారిని తక్షణమే మరమ్మత్తులు చేయాలి కోరారు. అలానే పార్టీ సిద్ధాంతాలని, జనసేనాని ఆసేయల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, నియోజకవర్గ నాయకులు దూసనపుది బ్రహ్మాజీ, మోటేపల్లి హనుమ ప్రసాద్, కూనపరెడ్డి రాజా, మండల నాయకులు నంది దిలీప్, కొనబత్తుల అయ్యప్ప, మాట్లాపుది సంతోష్, బొర్రా గుణ, జొన్నల నరేష్, బోయిన సాయి, బోయిన వాసు, ఎర్రంశెట్టి పూర్ణ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం యువతి వివాహానికి ఎన్నారై జనసైనికుల ఆర్థిక సాయం



ప్రకాశం, (జనస్వరం) : ప్రకాశం జిల్లా వేటపాలెంలో నివసిస్తున్న ముస్లిం యువతి వివాహానికి దాతల సాయం కోరగా వారికి ఎన్నారై జనసేన మెంబెర్స్ ఎల్.వి.ప్రసాద్ (HOUSTON, TEXAS), వంశీ కృష్ణ బంక (MELBOURNE, AUSTRALIA) కలిసి రూ.30000 లు ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ సాయం అంటే స్పందించే ఎన్ఆర్ఐ జనసైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటూ జనసేన పార్టీ కోసం ఆలోచించే జనసైనికులు ఉండటం జనసేన పార్టీ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ అధ్యక్షుడు ములుగ రమేష్, అడుసుమల్లి వెంకటరావు, మేడిశెట్టి సుబ్బారావు, బొందిలా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి



నల్గొండ, (జనస్వరం) : జనసేన పార్టీని ఉమ్మడి నల్గొండ జిల్లాలో బలోపేతం చేసే దిశగా నల్గొండలో జనసేన పార్టీ నూతన కార్యాల యాన్ని ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు రెండు కళ్ళ వంటివని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఆయన పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల మేరకు రెండు రాష్ట్రాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసే క్రమంలో నల్గొండ జిల్లాలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే ప్రశ్నించేతత్వంతో పార్టీ ఏర్పడిందని ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ నాయకులనైనా, అధికారులనైనా ప్రశ్నిస్తుందని, తద్వారా సమ స్యల పరిష్కారంలో ముందుంటామని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు, రాష్ట్ర నాయకులు పవన్ అలువాల, ప్రధాన కార్యదర్శి కాంపల్లి వెంకట్, సోషల్ మీడియా హెడ్ పూర్ణ చందర్ లొట్టపల్లి, కార్యదర్శి అశోక్, నాయకులు కార్తీక్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శివ సాయి, విద్యార్థి విభాగం కొఆర్డినేటర్ సతీష్, జనసైనికులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేత



శ్రీకాకుళం, (జనస్వరం) : సరుబుజ్జిలి మండలంలోని వరి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జనసేన పార్టీ తరపున ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు రైతులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్న దాతల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడం తో, ఆ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం లేక అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలే శరణ్యంగా యోచనలో ఉన్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరమణ, అప్పలనాయుడు, రామారావు, నాయుడు, సరుబుజ్జిలి మండల జెడ్పీటీసీ అభ్యర్థి పైడి.మురళీ మోహన్ మండల నాయకులు ధనుంజయ్, వాసు, నాగరాజు, రమణ, శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరకును జిల్లాగా ప్రకటించాలి

### జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు



అరకు, (జనస్వరం) : రాష్ట్రంలో కొత్త జిల్లాల ప్రకటనను స్వాగతిస్తున్నాం. కొత్తగా ప్రకటన చేసిన జిల్లాల్లో పాడేరుకి జిల్లా ప్రకటించడం చాలా అన్యాయం. మేము రాష్ట్ర ప్రభుత్వానికి మాకు జిల్లా ఇమ్మని అడిగామా! మెడికల్ కాలేజ్ ఇవ్వండి అని అడిగామా! గిరిజన యూనివర్సిటీ ఇవ్వమని అడిగామా! పార్లమెంట్ ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని చెప్పింది మీరే గిరిజన యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ ఇస్తామని ఆశలు పెట్టింది మీరు. నేడు దేశంలో జనగణ మన పూర్తి అవకుండా జిల్లాలు ప్రకటించే అవకాశం లేకపోయినా నేడు ప్రకటించారు. మొదట అరకు జిల్లా కేంద్రంగా ప్రకటించి, నేడు పాడేరు ప్రకటించడంపై సర్వత్రా విమర్శలకు గురవుతుందని అన్నారు. హడావిడిగా పాడేరుకు మెడికల్ కాలేజ్ జిల్లాగా ప్రకటించి అరకుకు అన్యాయం చేశారని జనసేనపార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు ఈ సందర్భము గా ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరకుకు అన్యాయం జరిగింది. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి అరకులోయకు అన్యాయం చేసారు. ప్రకటించడం దేనికి జిల్లాకేంద్రం మార్చడం దేనికి ప్రభుత్వానికి చిత్త శుద్దిలేదు. రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలతో నాటకాలాడుతుంది. ప్రభుత్వం వెంటనే అరకునే జిల్లా కేంద్రం ప్రకటించాలి. లేని పక్షాన ప్రజాసంఘాలతో కలిసి అరకు లోయకు జిల్లా ప్రకటించే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించాలి. ఉద్యోగస్తులు, విద్యార్థులు, రైతులు, రాజకీయ పార్టీలు, రాజకీయనాయకులు, ప్రజాసంఘాలు అందరు ఏకమై జిల్లా సాధించే వరకు పోరాటంలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు. అరకు జిల్లా ప్రకటించే వరకు మా పోరాటం ఆగదని జనసేనపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు కొనెడి లక్ష్మణ్ రావు, డుంబ్రిగుడా మండల నాయకులు బంగురు రామదాసు, అరకు మండల నాయకులు అల్లంగి రామకృష్ణ, డుంబ్రిగుడా నాయకులు కొనెడి చినబాబు, రాజు పాల్గొన్నారు.

## భాస్కర్ నాయుడు త్వరగా కోలుకోవాలి

### తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్



తిరుపతి (జనస్వరం) : తిరుమల తిరుపతి దేవస్థానాలలోని విద్య, వైద్య సంస్థలలో కానీ నగర శివార్లలో ఎక్కడ విష సర్పాలు కనిపించినా వాటిని టీటీడీ ఉద్యోగి భాస్కర్ నాయుడు ఆయన సర్వీస్ ఉన్నంతకాలం ఆయన ప్రాణాలను పణంగా పెట్టి పట్టేవారు. పాములను పట్టుకుని అడవుల్లో వదిలి ప్రజల్ని అటు పాముల ప్రాణాల్ని కాపాడిన వ్యక్తిగా ఓ చరిత్ర ఉంది. అతను ఉద్యోగం నుండి రిటైర్ అయినప్పటికీ కూడా పామును పట్టే కోణంలో పాము కాటుకు గురై ప్రైవేట్ హాస్పిటల్ నందు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. టీటీడీ యాజమాన్యం పట్టించుకోక పోవడం బాధాకరమని జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం భాస్కర్ నాయుడు చికిత్స పొందుతున్న ప్రైవేట్ హాస్పిటల్ లో భాస్కర్ నాయుడును పరామర్శించిన, నగర అధ్యక్షులు రాజారెడ్డి భాస్కర్ నాయుడు ఆరోగ్యంగా తిరిగి ఇంటికి వచ్చేవరకు అయ్యే ఖర్చులను పూర్తిగా దేవస్థానం భరించాలని వారి కుటుంబానికి అండగా నిలవాలని కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు.

## కనీసం రోడ్లు కూడా వెయ్యలేని వాళ్లు ప్రాజెక్టులు నిర్మిస్తారా ?

### ఆలూరు జనసేన ఇంచార్జ్ వెంకప్ప



కర్నూలు (జనస్వరం) : ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆలూరు నుంచి అరికెరతండా, చిప్పగిరి, హత్తిబెలగల్ రహదారులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పాతికేళ్ల రాజకీయ ప్రస్థానం అని మీరు చెప్పుకుంటూ ఉంటారు. కనీసం పాతికేళ్ళ వయసు గల యువత మాటైనా వినగలరా..? అని దయ్యబట్టారు. ప్రజలు, యువత నియో జకవర్గ పాలకుల పైన విరక్తి చెంది ఉన్నారన్నారు. గ్రామాలకు సరిగ్గా రోడ్లు కూడా వేయలేని వారు జిల్లాకు ఒక విమానాశ్రయం కట్టిస్తామని చెప్పడం ప్రజల్ని మభ్యపెట్టడమే అని హితవు పలికారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా రోడ్ల పరిస్థితి మారట్లేదని వాపో యారు. ఎంతో మంది పాలకులు వస్తున్నారు, పోతున్నారు కానీ మా జీవితాలు మాత్రం ఆగమ్యగోచరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో రంజిత్, చత్రపతి, మహేష్, మక్బుల్, నందు, ఆంటోనీ, నాగరాజు, సోమశేఖర్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

### కోడూరు జనసేన నాయకులు



అవనిగడ్డ, (జనస్వరం) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన షేక్ అహ్మద్ కుటుంబాన్ని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరామర్శించి ఓదార్చారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి కోడూరు మండల జనసేన పార్టీ తరపున 11,500 రూపాయలు నగదు, రెండు వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మర్రే గంగయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఇచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే ఇవ్వాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సంఘటన చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ మత్యకార వికాస్ విభాగ రాష్ట్ర కార్యదర్శి లంకే యుగంధర్ రావు మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా కోడూరు మండలంలో పదుల సంఖ్యలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణకు కోడూరు మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. తీరప్రాంత గ్రామలు కోడూరు మండల పరిధిలో చాలా ఉన్నాయని, కాబట్టి తక్షణమే అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా అగ్ని ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. షేక్ అహ్మద్ కుటుంబాన్ని జనసేన పార్టీ తరపున ఆదుకోవడం జరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ ప్రభుత్వం కూడా స్పందించి షేక్ అహ్మద్ ప్రస్తుతం అద్దె ఇంట్లో నివాసముంటున్నాడుని తెలిసిందని, కాబట్టి అతనికి ఇంటి స్థలం మంజూరు చేసి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నేతలు ఉల్లి శేషగిరి రావు, యర్రంశెట్టి దామోదరరావు, బడే వెంకటేశ్వరరావు, చిట్టి ప్రోలు మనేష్, బడే రాజశేఖర్, సిద్దినేని అశోక్ నాయుడు, దాసరి వెంకట కృష్ణారావు, పూషడపు భాను, మేడా పిచ్చయ్య, కోడూరు మాజీ ఉప సర్పంచ్ బడే వెంకటస్వామి, పెద్ది వెంకట్, నారేపాలెం నరేంద్ర, పృథ్వి, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, పరిశె సుబ్రమణ్యం, బడే కృష్ణ, ఎస్కే అల్లా బక్షు, జరుగు వెంకటేశ్వరరావు, అబ్దుల్ లతీఫ్, బడే వేణు గోపాల్, తోట సోమశేఖర్ రావు,పైడిపాటి నాగ బసవయ్య, మర్రే గోవర్ధన్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, జన సైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్గీయ దర్శి చెంచయ్య పేరిట దొనకొండ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరం

### జనసేన నాయకులు బొటుకు రమేష్ బాబు

**దర్శి, (జనస్వరం) :** ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు నీటి ఎద్దడితో ఇప్పటికీ అలమటిస్తున్నాయి. వలస పోయే పరిస్థితి నుంచి ఇంతవరకు ఆయా ప్రాంతాల ప్రజలకు విముక్తి కలగలేదు. దొనకొండ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరం. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా దర్శి పశ్చిమ ప్రాంతాలకు కూడా మేలు చేకూర్చాలి. పరిపాలనా సౌలభ్యం కోసం దర్శి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు ఎంతో అవసరం. దానికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టడం సముచితం. ప్రస్తుత ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు అయిన దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాలలోని సుమారు 25 మండలాలతో దొనకొండ జిల్లాకేంద్రంగా స్వాతంత్ర్య సమరయోధుడు, కనిగిరి ప్రాంతానికి చెందిన స్వర్గీయ దర్శి చెంచయ్య గారి పేరిట జిల్లా ఏర్పాటు చారిత్రిక అవసరమని, గిద్దలూరు నియోజకవర్గంలోని ఒకటి రెండు మండలాలను మినహాయిస్తే, మొత్తం మీద గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలలోని అన్ని మండలాలకు ‘దొనకొండ’ చాలా దగ్గరగాను, ప్రయాణానువుగాను ఉంటుందని, ఎక్కువ వ్యయము లేకుండానే, గొప్ప జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కావాల్సిన వనరులను కలిగి ఉందని, కనుక ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు ప్రభుత్వానికి సూచించారు. అనాదిగా ఎంతో నిర్లక్ష్యానికి గురి అయిన ఈ దర్శి-దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర రాజధాని ప్రస్తావన వచ్చిన సందర్భంలో అప్పటి ప్రధాన ప్రతిపక్షముగా వున్న నేటి అధికారపార్టీ దొనకొండని రాజధానిగా సూచనలు చేసినట్లు వార్తలు వచ్చాయని, ఆ రకంగా ఈ ప్రాంత ప్రజలు తమ ప్రాంతం రాష్ట్ర రాజధాని అవుతుందని ఆశించారని, అది జరుగకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అయ్యారన్నారు. తరువాత గత ప్రభుత్వ హయాంలో దొనకొండను పారిశ్రామిక వాడగా అభివృద్ధిచేస్తారని ప్రచారంలోకి వచ్చిందని, అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి లబ్ది చేకూరుస్తామని దశాబ్దాల కాలంగా గత ప్రభుత్వాలన్నీ చెప్తూ వచ్చాయని, కానీ ఆ దిశగా కూడా ఎటువంటి పురోగతీ లేకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రస్తుత వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్ళీ కొత్త రాజధాని అంశం చర్చకు వచ్చినపుడు ఆ కల నెరవేరుతుందని భావించారని, కానీ అది మూడు రాజధానుల ప్రస్తావనలో తెరమరుగు అయిపోయిందని, ఇప్పుడు మళ్ళీ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదన వచ్చింది కనుక ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, అభివృద్ధి దృష్ట్యా, ఈ ప్రాంతంలో వున్న బ్రిటిష్ కాలం నాటి ఎయిర్పోర్ట్, రైల్వే మార్గం, అనువైన ప్రభుత్వభూములు, ప్రసిద్ధ ప్రాచీన బౌద్ధారామం మొదలగు వనరులదృష్ట్యా, ఇప్పటివరకు రాష్ట్ర రాజాధానిగా కలలు కన్న ఈ ప్రాంత ప్రజానీకానికి కనీసం జిల్లా కేంద్రంగా అన్నా న్యాయం చేయాల్సిన అవసరముందని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గౌరవించవల్సి ఉందని రమేష్ బాబు అన్నారు. దొనకొండలో వున్న వనరులను అభివృద్ధి చేసి, వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణమ్మ నీళ్లు ఇచ్చి, జిల్లాకేంద్రంగా చేసి, బౌద్ధారామం చందవరంని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తే, ప్రభుత్వానికి ఆదాయంతో బాటు, ప్రజలకు కావాల్సినన్ని ఉపాధి అవకాశాలు వస్తాయని, ప్రకాశం పశ్చిమ ప్రాంతాల వారిని వలసవెళ్లే దుస్థితినుండి కాపాడి



నట్లు అవుతుందని, ఇది చారిత్రిక అవసరమని రమేష్ బాబు అన్నారు. ఈ ప్రత్యేక జిల్లాలో ప్రస్తుతమున్న మార్కాపురం రెవిన్యూ డివిజన్ తో బాటు, దర్శిలో మరొక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యంతో బాటు, ప్రజలకు అందుబాటులో ఉంటుందని, దానికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని రమేష్ బాబు సూచించారు. అదేవిధంగా జిల్లాకి కనిగిరి నియోజకవర్గంలో పుట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి రాజకీయ డిటెన్యూ, సంఘ సంస్కర్త అయిన స్వర్గీయ దర్శి చెంచయ్య పేరు పెట్టడం సముచితమని ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నానని రమేష్ బాబు అన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలంలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ఈప్రాంతానికి కృష్ణమ్మ తల్లి నీళ్లు తీసుకురావడానికి, వెలిగొండ ప్రాజెక్ట్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తన జీవితాన్ని దీనికోసమే అంకితం చేసిన అమర జీవి – గిద్దలూరు నియోజకవర్గం, కంభం గ్రామానికి చెందిన స్వర్గీయ కే వీ సుబ్బారెడ్డి పేరుతో వెలిగొండ ప్రాజెక్ట్ కాలువనేర్పాటు చేసి ఈ ప్రాంతానికి లబ్ది చేకూర్చాలని రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# జగన్ ఇలాకాలో కాటమరాయుడు

### జనసేన నాయకులు డా.యుగంధర్ పొన్న



**వెదురుకుప్పం, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పాల్గొని మండల నాయకులకు, జన సైనికులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలు అత్యంత కీలకమైనవని అత్యంత ప్రతిష్ఠాత్మకమైనవని తెలియజేశారు. జగన్‌కి ప్రత్యామ్నాయం పవన్ మాత్రమేనని, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే పవన్ కళ్యాణ్‌కి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగన్ ఇలాకాలో కాటమరాయుడు ప్రవేశించాడు. ఆళ్ల మడుగు పంచాయతి నుండి వైసీపీ అభిమాని, నాయకుడు మధుసూదన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆర్థిక క్రమశిక్షణ కలిగిన నేత జనాదరణ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయగలిగిన, ఆశ్చర్యమైన ఆలోచనా శక్తి కలిగిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఆయన సారధ్యంలోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందుతాయి. యువత అభివృద్ధి చెందుతుంది. మహిళా సాధికారత సాధ్యమవుతుందని జనసేన పార్టీలో చేరారని తెలిపారు. జనసేన పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తు నాయకులు తయారు చేసే మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జన సైనికులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి ముని, కార్యదర్శి సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్, వేణు, రజిని, దినకర్, వినోద్, రాజశేఖర్, మోహన్ బెనర్జీ, మహేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం రెవెన్యూ డివిజన్‌ను రద్దు చేయడం సరికాదు



**ధర్మవరం, (జనస్వరం) :** ఏడు దశాబ్దాలుగా ఉన్న ధర్మవరం రెవెన్యూ డివిజనను రద్దు చేసి కొత్త జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు కానున్న పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోకి విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 1953లో ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. ధర్మవరం, పెనుకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలోని 17 మండలాలు దీని పరిధిలో ఉండేవి. 2013లో కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పడటంతో అందులోకి కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల మండలాలు వెళ్లాయి. దీంతో ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలతో డివిజన్ కొనసాగింది. ఇటీవల సత్యసాయి జిల్లా ప్రకటనతో అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోకి రాప్తాడు, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలు చేర్చారు. రామగిరి మండలాన్ని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు చేశారు. ధర్మవరం నియోజకవర్గంలోని 4 మండలాలతో రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో డివిజన్ రద్దు చేస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. దీనిని జనసేనపార్టీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# కదిరి రెవెన్యూ డివిజన్ కొనసాగింపును స్వాగతిస్తున్నాం

### కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, (జనస్వరం) :** జిల్లాల పునర్విభజనలో భాగంగా కదిరి రెవెన్యూ డివిజన్ ను ఎత్తివేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆసమంజసమని, అన్యాయం అని కదిరిలో ఉన్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇక్కడ ప్రజలు నిరసన వ్యక్తం చేయడం, ఆ క్రమంలో భాగంగా అందరికన్నా ముందు మొట్టమొదటిసారిగా జనసేన పార్టీ తరపున తెలిపారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వంలోని పెద్దలు కొన్ని మార్పులు, చేర్పులతో కదిరి రెవెన్యూ డివిజన్ ను కదిరిలోనే కొనసాగించడానికి మళ్లీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, ఇక్కడి ప్రజలు సాధించుకున్న విజయంగా జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. దీనికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ పెద్దలకు అందరికీ కదిరి జనసేన పార్టీ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# రెవెన్యూ డివిజన్ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం



**సుండుపల్లి, (జనస్వరం) :** సుండుపల్లి, వీరబల్లి మండలాలు రాయచోటి రెవెన్యూ డివిజన్లో కలపాలని అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను అఖిలపక్ష కమిటీ సభ్యులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాల పునర్వవస్థీకరణలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాన్ని నూతన జిల్లాగా చేసుకోవడంలో భాగంగా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్నమయ్య పేరుతో నూతన జిల్లాగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర బిందువుగా ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించారని, దీనికి సంతోషిస్తున్నామని అయితే కడప రెవెన్యూ డివిజన్ నుండి సుండుపల్లె వీరబల్లిని తొలగించి రాజంపేటలో కలపడం జరిగిందని, అయితే రాజంపేటకు వెళ్లాలంటే దాదాపు యాభై కిలోమీటర్ల ప్రయాణంతో పాటు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో పాటు కనీసం బస్సు సహకారం కూడా లేదని రెండు ఘాట్లు రోడ్ల మధ్య అడవిమార్గాన రాక పోకలకు మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని, కనుక రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు పునరాలోచించి సుండుపల్లె, వీరబల్లి మండలాలు రాయచోటి రెవెన్యూ డివిజన్లకు చేర్చి సహకరించాలన్నారు. మండలంలోని ఎంపీపీలు, జడ్పీటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు మెంబర్లు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, కులసంఘాల నాయకులు, విలేకరులు, గ్రామపెద్దలు, వ్యక్తులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు కార్మికులు, విద్యార్థినీ విద్యార్థులు యువత మండల అభివృద్ధిని ప్రతి ఒక్కరు 4వ తేదీన జరిగే మహార్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆజంతమ్మ, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ విశ్వనాథ నాయక్, గౌరవ సలహాదారులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, వైసీపీ నాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, పాత్రికేయ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం

**పుంగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ పీఏసీ సభ్యులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరి ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్, కార్యదర్శులు పగడాల రమణ, జావిద్ భాష అధ్యక్షతన మండల అధ్యక్షులు రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీనీ ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే విధంగా నాయకులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల కమిటీ సభ్యులు, పుంగనూరు మండల రూరల్ అధ్యక్షులు విరూపాక్షి, జనసేన కార్యకర్తలు చైతన్య, చంద్ర, హరి నాయక్ పాల్గొన్నారు.

## సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగింపు స్వాగతిస్తున్నాం

### సర్వేపల్లి జనసేన నాయకులు



**సర్వేపల్లి, (జనస్వరం) :** వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఏదైతే కొత్త జిల్లాల ఏర్పాటు అందులో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం గతంలో తిరుపతి పార్లమెంటులో ఉన్నటువంటి విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అయితే కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కొత్తగా ఏర్పడబోయే బాలాజీ (తిరుపతి) జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గం కలిపే విధంగా పునరాలోచన జరుగుతున్న తరుణంలో సెప్టెంబర్ 6 /2020లోనే మేము నెల్లూరు జిల్లా ముద్దు బాలాజీ జిల్లా వద్దు అనే కార్యక్రమం చేపట్టారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గ వాసి పెద్దలు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చొరవతో సర్వేపల్లి నియోజకవర్గం పారిశ్రామికంగా ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంటే మరి అటువంటి సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచితే నెల్లూరు జిల్లాకి ఎంతో ఉపయోగకరం ఉంటుంది. అదే సర్వేపల్లి నియోజకవర్గాన్ని బాలాజీ జిల్లాలో కలిపితే నెల్లూరు జిల్లాకి తీవ్ర నష్టం జరిగేటటువంటి పరిస్థితులు మనం గమనించవచ్చు. ఆదాయం బాలాజీ జిల్లాకు పోతుంది బూడిద పొల్యూషన్ నెల్లూరు జిల్లాకు మిగులుతుంది వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం, వెంకయ్య నాయుడు చొరవతో విన్నపాన్ని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ద్వారా తీసుకెళ్ళాం. దీంతో కేంద్రం పెద్దలు నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గం ఉండేలా చర్యలు తీసుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఉంచేందుకు ప్రత్యేక కృషి చేసిన మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పార్లమెంటరీ కమిటీ మెంబర్ పోలంరెడ్డి ఇందిరా రెడ్డి, సందీప్, వంశి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ జైన్‌ను ఉరి తీయాలి

### విజయవాడ జనసేనపార్టీ నాయకులు




విజయవాడ, (జనస్వరం) : చిన్నారి పై జరిగిన లైంగిక దాడులను వ్యతిరేకిస్తూ వినోద్ జైన్ అనే మానవ మృగన్ని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని 38, 39, 44, 45 డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, శరత్ సాయి ఏలూరు, మల్లేపు విజయం లక్ష్మి, బొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన కుమ్మరిపాలెం లోటస్ అపార్ట్మెంట్స్ నుండి నాలుగు స్తంభాల సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. మహేష్ మాట్లాడుతూ పార్టీ ఏదైనా సరే నిందితుడిని శిక్షించాలని అలాగే దిశ చట్టం ఉండగా ఫోక్స్ చట్టంలో కేసు బుక్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వన్ని గట్టిగా నిలదీశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షులు పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు, ధార్మిక సేవ మండలి సభ్యులు, డివిజన్ కమిటీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లాపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు




**పార్వతీపురం, (జనస్వరం) :** పార్వతీపురం ప్రాంతాన్ని మన్యం జిల్లాగా ప్రకటించడం పట్ల జనసేన బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు, పార్వతీపురం నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు. బాబు పాలూరు మాట్లాడుతూ పార్వతీపురంని కేంద్రంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమనీ మన్యం జిల్లాగా నామకరణం చేయడం కొంచం బాధగా ఉంది. తినడానికి తిండి లేదు గానీ మీసానికి సంపంగి నూనె కావాలన్నాడట మన జగన్ రెడ్డి లాంటోడు అలా ఉంది ఇప్పుడు రాష్ట్ర పరిస్థితి. చెప్పుకోవడానికి రాజధాని నిర్మించలేని ఈయన 13 జిల్లాలను 26 చేస్తాడు అంటే ఎవరు నమ్మట్లేదు. సమస్యలను డైవర్ట్ చేయడానికి ఇదొక పన్నాగంలా జనసేన పార్టీ భావిస్తోందని అలాగే పార్వతీపురం ప్రాంతంలో ఎందరో మహానుభావులు ఉన్నారు. అందులో ముఖ్య వ్యక్తి ఆదిభట్ల పెట్టండి లేదా పార్వతీపురం గానే ఉంచండి అంతే కానీ మన్యం అని మాత్రం వద్దు ఈ విషయంపై అఖిలపక్షం ఏ నిర్ణయం తీసుకున్నా జనసేన పార్టీ మద్దత్తు తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనపై సర్వత్రా నిరసన

### నరసన్నపేట జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ జయరాం



**నరసన్నపేట, (జనస్వరం) :** రాష్ట్రంలో నేడు కొనసాగుతున్న పరిస్థితుల దృష్ట్యా సర్వత్ర నిరసన వ్యక్తమవుతోందని దీనిని జనసేన పార్టీ మళ్లించేందుకు గాను సరైన అవకాశం లభించిందని నరసన్నపేట నియోజకవర్గ ఇంఛార్జ్ జయరాం తెలిపారు. బుధవారం నరసన్నపేట మండలంలోని మడపం గ్రామంలో జనసేన కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగులు తిరుగు బాటు చేస్తున్నారని వివరించారు. ఇదే విషయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసిన అవసరం నేడు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వచ్చే ఎన్నికలలో పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోవలసిన అవసరం ఉందని, ఆయన ముఖ్య మంత్రి అయితే నిరుద్యోగ సమస్యతో పాటు ఉద్యోగుల సమస్యలను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలి

**మదనపల్లె, (జనస్వరం) :** మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మదనపల్లి బెంగళూరు బస్టాండ్ నుండి మదనపల్లి మున్సిపాలిటీ, సబ్ కలెక్టర్ కార్యాలయం దాకా 130 అడుగుల పొడవు గల బ్యానర్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లి జనసేన నాయకులు శేఖర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, క్రిష్ణ మూర్తి, భాగ్య రాజారెడ్డి, అంజలి, శంకర అఖిలపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉరవకొండ జనసేనపార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం



**ఉరవకొండ, (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ కేంద్ర స్థాన మండలం ఐన ఉరవకొండ మండలం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఉరవకొండ మండల అధ్యక్షుడు బోయ చంద్రశేఖర్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు, జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా కష్టపడే నిస్వార్థ జనసైనికులకు పార్టీ కార్యవర్గ కమిటీలో పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పార్టీ ముఖ్య సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా రాబోయే రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించేలా పని చేస్తామని తెలిపారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గం నాయకులు మల్లేష్ గౌడ్, బోయ దేవేంద్ర, నాగిరెడ్డి, మండల కమిటీ లోని ఉపాధ్యక్షులు అబ్దుల్లా, హెగ్డే గుడిసెల రాజేష్, ప్రధాన కార్యదర్శులు, మల్లికార్జున, మంగలి వెంకీ, తిలక్, ఓబులేసు, కమిటీ సభ్యులులతో పాటు పలువురు నాయకులు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెడన, (జనస్వరం) :** పెడన పట్టణం 17వ వార్డులో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన చేనేత కళాకారుడు కాశం పద్మనాభం – నాగ లీలావతి, దంపతులు మరియు వారి కుమారుడు రాజా నాగేంద్రం కుటుంబాన్ని జనసేన పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాస్, పెడన జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ పరామర్శించారు. తక్షణ సహాయం కింద రామ్ సుధీర్ రూ. 25,000ల ఆర్థిక సాయాన్ని జనసేన పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా మృతుల కుటుంబానికి అందచేశారు. అలాగే మచిలీపట్నం నియోజకవర్గం ఇంఛార్జ్ బండి రామకృష్ణ (ఆర్‌కే) రూ. 10,000ల ఆర్థిక సాయం అందచేశారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ అన్నీ విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పెడన జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళలపై లైంగిక వేధింపులను నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం



**విజయవాడ, (జనస్వరం) :** నగరంలో ఇటీవల బలవన్మరణానికి గురైన బాలిక ఘటనను నిరసిస్తూ మహిళా సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక హనుమాన్ పేట దాసరి భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా నాయకురాలు రావి సౌజన్య మాట్లాడుతూ నగరంలో 14 ఏళ్ల బాలిక మరణం ఘటనలో రాజకీయ జ్యోక్యం లేకుండా విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పిల్లల పెంపకంలో నడవడికలో తల్లి దండ్రులు దృష్టి సారించాలన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళల అక్రమ రవాణా, అకృత్యాలు నేరాల సంఖ్య పెరుగతూనే ఉందని, చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని, లేదంటే నేరస్తులు తప్పించుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలను ఆడ మగ తేడా, వివక్ష లేకుండా సమానంగా పెంచాలని, రాష్ట్రంలో ఇటీవల కాలంలో మహిళలపై ఘోరాలు పెరిగిపోయా యని పోలీసు చట్టాలు పటిష్టంగా ఉండాలన్నారు. తెలుగు మహిళా రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ చెన్ను పాటి ఉషారాణి మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు నశించి పోయాయని, ఆడవారికి రక్షణ కరువైందని, నేటి తరం యువత డ్రగ్స్ మద్యానికి బానిసలు అయి నేరాలకు పాల్పడుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత ప్రజా నాట్యమండలి కార్యదర్శి ఎస్ కే నజీర్ "మదమోహం ముదిరిన మృగాళ్ల వేటలో బలౌతున్నరు మన అడపిల్లలు" అంటూ ఆలోచనాత్మక గీతాన్ని ఆలపించారు. మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి పి రాణి అరసం జిల్లా నాయకులు ఎం. అరుణ కుమార్, చైతన్య మహిళా సంఘం నాయకులు లక్ష్మి, కే దుర్గ, మహిళాసమాఖ్య నగర నాయకులు దుర్గాసి రమణమ్మ, డి పుష్పవతి, సుజాత, బీసు శాంత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### జనసైనికుడి కుటుంబానికి
## నిత్యావసర సరుకులు పంపిణీ




**అనకాపల్లి, (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా అనకాపల్లి నియోజకవర్గం పరవాడ పాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇటీవలే ప్రమాదంలో గాయపడిన జన సైనికుడు బర్నికాల గోవింద్ కుటుంబ సభ్యులకు, నిరుపేద కుటుంబము అయిన పరవాడ చిన్నయ్య కుటుంబ సభ్యులకు ఒక నెలకు సరిపడా బియ్యం, కిరాణా సరుకులు అందజేశారు. ఇటీవలే కొంత నగదు కూడా జనసైనికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు గొంతిని ఈశ్వర రావు, జనరల్ సెక్రటరీ గుర్రాలసత్యారావు, ఉపాధ్యక్షులు కడిమి శ్రీను, పరవాడ సోమేశ్, సెక్రటరీ.పడాల నర్సింగ్ రావు, మడక గోవింద్, ట్రేజరరీ సురీసెట్టి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పడాల గణేష్, రెడ్డి సురేశ్, పల్లా రాజ శేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ గుండుభాల ఉమ, అదికార ప్రతినిథి పరవాడ పవన్ సందీప్,జన సైనికులు గొంతిని అప్పారావు, సోమిరెడ్డి అప్పారావు, పందిరి రమణ పడాల సాయిబాబు, గుండమల్ల శ్రీను, కలగ గంగా దర్, మడక రాజు, మామిడి రాజు, మడక శ్రీను, డోప్పా శివ, కరగని సంతోష్, పక్కుర్తి సన్ని, సేనపతి హరి, ప్రక్కుర్తి కరుణ , గొంతిని జగదీశ్ , డోప్ప ప్రకాష్, డోప్ప శివాజీ, సారిపిల్లి నాగ గణేష్, పరవాడ కృప, పంధిరి తేజ, పందిరి నాని, పందిరి తేజ, దమ్మ లోవ రాజు, గుండుబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు అండగా జనసేన పార్టీ
### జనసేన నాయకులు దోమకొండ అశోక్

**విజయవాడ, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన, డిమాండ్లను వైసీపీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. వారి హెచ్ఆర్ఏ తగ్గించడం, సీసీఏద రద్దు చేయడం, డీఏలను జీతంలో చూపి పీఆర్సీ వలన జీతం పెరిగింది అనడం, పీఆర్సీలనీ ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలు చేయడాన్ని, ఆఖరికి ప్రభుత్వ ఉద్యోగి చని పోతే వారికిచ్చే మట్టి ఖర్చులను కూడా ఈ ప్రభుత్వం కాజేయాలని చూడడం చాలా బాధాకరం. అధికారంలోకి రావడానికి ముందు వారంలో పీఆర్సీ రద్దు చేస్తానన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటి వరకు రద్దు చేయకపోవడం ఉద్యోగులను మోసం చేసినట్లే అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలను విడుదల చేసిన జీవోలను వెంటనే రద్దు చెయ్యాలని జనసేన పార్టీ నాయకులు దోమకొండ అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

### మోసపూరిత హామీలతో ఉద్యోగులను వంచించడం తగదు
### ఎమ్మిగనూరు జనసేనపార్టీ ఇంఛార్జ్ రేఖగౌడ్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను మోసపూ రిత హామీలు ఇచ్చి వంచించడం తగదని వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికార ఛైర్మెన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి ఒక మాట వచ్చాక మరో మాట మాట్లాడి లక్ష లాది మంది ఉద్యోగులు మండుటెండలో రోడ్లపైకి వచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని ఉద్యోగుల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి వైసిపి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే మాట మార్చడం ఏంటని ప్రశ్నించారు. నాడు పాద యాత్రలో ముద్దులు నిరసిస్తే గుద్దులు పెట్టించడం వైసీపీకే చెల్లింద న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు కూడా పెంచాలి తప్ప తగ్గించడం ఏంటని న్యాయ పరమైన డిమాండ్ల కోసం శాంతియుత నిరసనలు చేయుటకు వెళుతున్న ఉద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సిగ్గు చేటన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ప్రభుత్వ శాఖలకు, చెందిన ఉద్యోగులు అందరు పలు విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఉద్యోగుల పి.ఆర్.సి పెంచితే జీతాలు పెరగాలి అందుకు విరుద్ధంగా జీతాలు తగ్గే పి.ఆర్.సి అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉద్యోగులను చర్చల పేరుతో పిలిచి అవమానించారని అందుకే లక్షలాదిమంది ఉద్యోగులు రోడ్ల మీదికి వచ్చి నిరసనలు చేసేందుకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. నాయకులు ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవా లని వారి న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించే విధంగా కృషిచేయా లని లేనిపక్షంలో ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం వారు చేస్తున్న నిరసనకు సన్నద్ధం అవుతున్న సమ్మెలో అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులకు జనసేనపార్టీ అండగా నిలబడతామని అన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
### డోన్ జనసేన నాయకులు బాలు యాదవ్



**డోన్, (జనస్వరం) :** డోన్ పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సంబంధిత ఇంజనీర్‌ని కలిసి నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకుని, పనులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన జనసేన నాయకులు బాలు యాదవ్. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ మారుమూల గ్రామ ప్రజలు అత్యవసర వైద్య సేవల కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని నిర్మాణ పనులను వేగవంతం చేసి నియోజకవర్గ ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు.

# వైసీపీ మరోసారి ఘోరంగా విఫలమైంది
### అనంతపురం జిల్లా పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ



గుంతకల్లు, (జనస్వరం) : రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై ఒత్తిడి తేవడంలో వైసీపీ ప్రభుత్వం అసమర్ధత బయటపడింది. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇంత మంది ఎంపీలు ఇస్తే రాష్ట్రానికి ఏమి చేయగలరు కేంద్రం నుంచి రావాల్సినవి చాలా ఉన్న వాటిని రాబట్టుకోవడంలో వైసీపీ ప్రభుత్వం మరోసారి ఘోరంగా విఫల మైంది అని మణికంఠ వ్యాఖ్యానించారు. ఉత్పాదక, వ్యవసాయ రంగా లను బలోపేతం చేయడం ద్వారా దేశ ప్రగతిని ముందుకు తీసుకెళ్లే విధంగా కేంద్ర బడ్జెట్‌ను బీజేపీ ప్రభుత్వం రూపకల్పన చేయడం ఆశా వాహ పరిణామం. అయితే ఈ బడ్జెట్లో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు వంటి అంశాలు చోటు చేసుకోకపోవడం కొంత నిరాశను కలిగించింది. ఐదేళ్లలో 60 లక్షల ఉద్యోగాలు కొత్తగా కల్పించాలని బడ్జెట్లో పేర్కొనడాన్ని మేము స్వాగతిస్తు న్నాము. అదే విధంగా రాష్ట్రాలకు లక్ష కోట్ల రూపాయల నిధులతో నిధి, అదే విధంగా 50 ఏళ్ల వరకు వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయల రుణాన్ని రాష్ట్రాల తీసుకునే అవకాశం రాష్ట్రాలకు మేలు చేస్తుంది. ముఖ్యంగా ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఉపయుక్తంగా ఉంటుంది. అయితే ఆదాయపు పన్ను పరిమితి ఈసారి బడ్జెట్లో పెంచుతారని ఎదురుచూసిన ఉద్యోగులు నిరాశకు గురయ్యారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు చేసుంటే బాగుండేదని జనసేన భావిస్తోంది.

## ఇంటి - ఇంటికీ జనసేన సిద్ధాంతాలు



**డోన్, (జనస్వరం) :** కర్నూలు జిల్లా డోన్ నియోజక వర్గం, ప్యాపిలి మండలం, పీఆర్ పల్లి గ్రామ జన సైనికుడు మధు అధ్యక్షతన జరిగిన సమావేశానికి డోన్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బాలు యాదవ్ హాజరై గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ, గ్రామంలోని ప్రజలకు పవన్ కల్యాణ్ ఆశయాల గురించి, ఆలోచన విధానాల గురించి, గొప్ప వ్యక్తిత్వం గురించి, వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి తెలియ చేస్తూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్‌ని ముఖ్యమంత్రిగా జనసేన పార్టీని గెలిపించుకోవడమే ఏకైక లక్ష్యంతో పనిచేయాలని బాలు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనీకులు పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

**మదనపల్లి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లాలో మదనపల్లి నియోజక వర్గాన్ని జిల్లా సాధన కొరకు మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర, ఆజాద్ ఆటోడ్రైవర్ యూనియన్ మిత్రులు మరియు మదనపల్లి జిల్లా సాధన జేఏసి సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టడమైనది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ తరపున జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, జనసేన నాయకులు శ్రీనివాస్, షారుక్ ఖాన్, బాలాజీ, ధన్ పాల్ తంబళ్లపల్లె నాయకులు అధికారి దేవేంద్ర, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## కాలువలు లేక కలుషితమైన ఎన్.లక్ష్మి రెడ్డిపల్లి

- పనిచేయని ప్రజాప్రతినిధిని రీకాల్ చేసే అధికారం ప్రజలకు ఇవ్వాలి
- రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు ఆవశ్యకం.
- అది జనసేనపార్టీతోనే సాధ్యం.
- నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం, నెల్లెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్ లక్ష్మి రెడ్డి పల్లి గ్రామంలో జనసైనికుల కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ఏర్పాటు అయినది మొదలుకొని కాలువలు లేక ఎన్ లక్ష్మి రెడ్డి పల్లి గ్రామస్తులు అనేక ఇబ్బందులకు, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చక్కని మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో ప్రజాప్రతినిధుల మీద, సంబంధిత అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డంతా బురద, 10 వీధుల్లోనూ గ్రామం బురదమయం అయిందని, ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పనిచేయని ప్రజా ప్రతినిధిని అది సర్పంచ్ అయినా, ఎంపీటీసీ అయినా, జడ్పీటీసీ అయినా, ఎంపీపీ అయినా, జడ్పీ చైర్మన్ అయినా, ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా, చివరికి మినిస్టర్, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అయినా రీకాల్ చేసే అధికారం ప్రజల చేతుల్లోకి రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలా చేసిన నాడు ప్రజా సేవకులైన ప్రజా ప్రతినిధులు తమ విధులను తప్పకుండానిర్వర్తిస్తారని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, అలా చేయకపోతే ప్రజలు ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని, రీకాల్ ప్రయోగాన్ని ఉపయోగిస్తారని తెలిపారు. ఈ విధంగా రాజకీయ వ్యవస్థలో సమూలమైన ప్రక్షాళన జరగాలని, అది ఒక జనసేన పార్టీకే సాధ్యమని ఉద్ఘాటించారు. ఎన్ లక్ష్మి రెడ్డి పల్లి గ్రామంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యటన చేసి, పది వీధులను పరిశీలించి వెంటనే డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని, అలా చేయక పోతే ఆమరణ దీక్షకు సిద్ధమని జనసేన పార్టీ సిద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే సోమవారం నుండి ఆమరణ దీక్ష చేస్తానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది, మండల అధికారులు ఏమి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిరుపేదలలోనే భగవంతుని స్వరూపం కనపడుతుందని, కాబట్టి మీరంతా వెళ్లి మంచి పనులు చేసి వారిని ప్రసన్నం చేసుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, కార్వేటినగరం ఉపాధ్యక్షులు విజయ్, జనసైనికులు చందు, కిరణ్, రాజశేఖర్, ఉపేంద్ర, శేషాద్రి, హేమంత్, విశ్వనాద్, లోకేష్, శ్రీదర్, సూర్య, బూపాల్, బూపతి పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రిని మంజూరు చేయాలి

**విజయనగరం, (జనస్వరం) :** ప్రభుత్వం విజయనగరం జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయాలని శుక్రవారం ఉదయం స్థానిక మయూరి జంక్షన్లో విజయనగరం యూత్ ఫౌండేషన్ సహకారంతో.. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి ఆద్వర్యంలో జేఏసీ అద్యక్షుడు బీశెట్టి బాబ్జీతో పాటు జిల్లా పౌరవేదిక సభ్యులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి జేఏసీ దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, వబ్బిన సత్తిబాబు, వంక నరసింగరావు, జనసేన యువ నాయకులు రౌతు సతీష్, లోపింటి కళ్యాణ్, చెల్లూరి ముత్యాల నాయుడు, దాసరి యోగేష్ హాజరయ్యారు.

# నెల్లూరు జిల్లా విభజన చారిత్రక తప్పిదం

- జిల్లా విభజన అంశంలో ఉద్యమిస్తాం
- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జిల్లాల విభజన, ఉద్యోగుల్లో భయాలు కల్పించి ఉద్యమం
- జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి జిల్లా విభజన, ఉద్యోగుల ఆందోళన అంశాలపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని ఏమిటో ఇప్పటికీ క్లారిటీ లేని రాష్ట్రంలో జిల్లాల విభజన అనేది ఒక అనాలోచిత, వ్యర్థపూరిత చర్యగా పేర్కొన్నారు. ఈరోజు ఆర్బీఐ వంటి కేంద్ర సంస్థలు తమ ప్రాంతీయ కార్యాలయాలను ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయకపోవడానికి కారణం ఇక్కడి రాజధాని ఏమిటో ఇప్పటికీ ఎవరికి అర్థం కాకపోవడం వల్లనే అని అన్నారు. కేంద్ర సంస్థలు తమ ప్రాంతీయ కార్యాలయాలను రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి కారణం ఏమిటంటే ఆ సంస్థల అధికారులు ప్రభుత్వంతో దగ్గరగా ఉండి తమ కార్యకలాపాలు నిర్వహించుకొనే వెసులుబాటు కోసమే అని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంలో ఈ జిల్లాల విభజన కూడా ఒక పిచ్చి చర్యగా మారుతోందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం అంటే జిల్లా కేంద్రం మండలాలకు, గ్రామాలకు దగ్గరగా ఉండాలని, కాని ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న జిల్లా కేంద్రాలు చాలా మండలాలకు దూరంగా ఉంటున్నాయని, ఇదేమి పరిపాలనా సౌలభ్యం అని ఎద్దేవా చేశారు. గూడూరు వంటి ప్రాంతాలకు నెల్లూరు దగ్గరా లేక తిరుపతి దగ్గరా చెప్పండని ప్రశ్నించారు. 200 ఏళ్లకు ముందు బ్రిటిష్ కాలంలో ఏర్పడిన నెల్లూరు జిల్లా యాసకు, ప్రాంతానికి చాలా ప్రాముఖ్యం ఉందన్నారు. 1911లో చిత్తూరు జిల్లా ఏర్పాటు అయ్యేటపుడు అనేక ప్రాంతాలను, 1970లో ప్రకాశం జిల్లా ఏర్పాటయ్యేటప్పుడు కొన్ని ప్రాంతాలను నెల్లూరు జిల్లా కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రం జిల్లాకు ఒక ఐకాన్‌లా ఉంటుందని ఇప్పుడు దాన్ని జిల్లావాసులు కోల్పోవాలా అని ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రంతో బార్డర్ పంచుకునే జిల్లాలో సంస్కృతి ప్రక్క రాష్ట్రంతో మమేక మయ్యేలా ఉంటుందని అటువంటి ప్రాంతాన్ని నెల్లూరుకి దూరం చేస్తారా అని అన్నారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ శ్రీహరికోట, చెంగాళమ్మ దేవస్థానం, పులికాట్ సరస్సు, మేనకురు సెజ్, శ్రీసిటీ, పెంచలకోన, కండలేరు రిజర్వాయర్, అభ్రకం గనులు, సిలికా గనులు, ఎర్రచందనం చెట్లు వంటి ప్రాంతాలను దూరం చేసుకోవడానికి నెల్లూరు జిల్లా ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. ఈ జిల్లాల అంశం కాని, ఇప్పుడు తాజాగా ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డున పడి నిరసనలు తెలుపుతున్న విషయం కాని, ప్రభుత్వం తన తప్పులను కప్పి పుచ్చుకునే అంశంలో వేస్తున్న అడుగుల మాదిరిగానే కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, అమంచర్ల శ్రీకాంత్, జఫర్, కార్తిక్, రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపాడు బ్రిడ్జి నిర్మాణం కోసం జనసేన పార్టీ పోరాటం

**పత్తికొండ, (జనస్వరం) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండల పరిధిలోని కంబాలపాడు నుండి కోయిలకొండకు వెళ్లే మార్గంలో పడిపోయిన బ్రిడ్జినీ తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని క్రిష్ణగిరి మండలం ఎంపీడీవో ఆఫీసర్ కి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ నాయకులు బోయ గోవిందు మాట్లాడుతూ కమలపాడు నుండి కోయిలకొండకు వెళ్లే మార్గంలో బ్రిడ్జ్ పడిపోయి 2 సం.లు గడుస్తున్నా తాత్కాలిక మరమ్మతులకు కూడా నోచుకోక లేదు. రైతులకు అలాగే ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు అక్కడ రాకపోకలు ప్రయాణం చేసేవారికి చాలా ఇబ్బందికరంగా ఉంది. క్రిష్ణగిరి, కంబాలపాడు గురుకుల పాఠశాలకు, కస్తూరిబా పాఠశాలకు హాస్టళ్లకు వెళ్లే విద్యార్థులకు, హాస్పటల్ కు అలాగే పోలీస్ స్టేషన్ కు వెళ్లాలన్న కొన్ని గ్రామాల ప్రజలు ఈ మార్గంలోనే వెళ్ళాలి. ఇతర గ్రామాల నుండి వచ్చే వారు అసౌకర్యంతో చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రజాశ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని అక్కడ పడిపోయిన బ్రిడ్జిని నిర్మించాలని ప్రజాశ్రేయస్సుకు పాటుపడాలి అని జనసేన పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. దయచేసి ఆ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని, అలా చేయని పక్షంలో ఈ సమస్యను పరిష్కరించే వరకు జనసేన పార్టీ తరపున ఈ పోరాటాని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయ తిరుపాలు, చిరంజీవి గౌడ్, బోయ పులి శేఖర్, రాజు, మోదిన్ బాషా, గోపాల్ గౌడ్, మధు, విజయ్, రాము, కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### జనసేన నాయకులు కాసా రవి ప్రకాష్



ఎమ్మిగనూరు, (జనస్వరం) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ సూచనల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్ మాట్లాడుతూ, ఇటీవలే కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం పెడన పట్టణం 17వ వార్డులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన పద్మ నాభం చాలా బాధాకరమని ఆవేదనని వ్యక్తపరిచారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజు నుంచి చేనేత పరిశ్రమ అన్ని పూర్తిగా విస్మరించడం వల్ల చేనేత కార్మికులు ఆత్మహత్యనికి పాల్పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగంపై దృష్టి సారించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసే విధంగా అడుగు వేయాలని, అదేవిధంగా కేవలం మగ్గం వేసే కార్మికుల కాకుండా ప్రతి ఒక్క చేనేత కులానికి సంబంధించిన వ్యక్తులు గుర్తించే విధంగా ప్రణాళికలు రచించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ స్వయంకృషితో ఎదుగుతున్న చేనేత రంగానికి అవకాశాల కలిపి ఇయ్యాలని చేనేత రంగాన్ని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసుకుంటూ చేనేత కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## చంద్రగిరి నియోజకవర్గ పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం

**చంద్రగిరి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, చంద్రగిరి నియోజకవర్గ నాయకులు దేవర మనోహర మరియు మండల అధ్యక్షులు సంజీవి హరి సమక్షంలో చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండల కమిటీ ఎంపిక ప్రక్రియ సమావేశం నిర్వహించి, మండల కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి, టీడీపీ నుండి జనసేనలోకి ఆషా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగీతం కిరణ్, ఢిల్లీ, వాసు, దిలీప్, రాంబాబు, పవన్, మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

### జనసేన నాయకులు చల్లా వరుణ్

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీస్ దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన నాయకులు చల్లా వరుణ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి అని, సంజీవయ్య ఇంటిని స్మారక చిహ్నంగా మలచడానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోటి రూపాయలతో నిధినీ ఏర్పాటు చేసిన రోజునే కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పిపిసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు పెద్దపాడు లోని సంజీవయ్య ఇంటిని సందర్శించి పెద్ద పాడు గ్రామ ప్రజలతో మమేకమై ఇంత గొప్ప మహనీ



యుడు పేరుని కర్నూలు జిల్లాకు పెట్టాల్సిందేనని డిమాండ్ చేయడం జరిగింది. ఇది డిమాండ్ కాదు ఒక హక్కుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. సంజీవయ్య గురించి రెండు స్వర దశాబ్దాలుగా వింటున్నాము. మేధావులు విద్యావేత్తలు అధికారులు సంజీవయ్య విశిష్టత పాలన దక్షత చెప్పుతూ ఆయన గొప్పతనం ఇలా నాలుగు గోడల మధ్యనే చర్చలకే పరిమితం కారాదు. భావితరాలకు ఆయన గొప్పతనం తెలియాలంటే ఆయన చేసిన సేవలను భావితరాలు మరిచిపోకూడదు అనుకుంటే కర్నూలు జిల్లాకి ఆయన పేరు పెట్టి ఆయనను గౌరవించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రులుగా పనిచేసిన నందమూరి తారక రామారావు పేరును కృష్ణా జిల్లాకు పెట్టినప్పుడు అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును కడప జిల్లాకు పెట్టినప్పుడు అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా చేసిన దామోదరం సంజీవయ్య పేరు కూడా కర్నూలు జిల్లాకు పెట్టాల్సిందేనని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే రెవెన్యూ డివిజన్ అయినా ఆదోని జిల్లాగా ప్రకటించాలి. ఆదోని జిల్లాగా ప్రకటించిన అప్పుడే ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఆదోని డివిజన్‌లో ఉన్న ఎమ్మిగనూర్, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అనువుగా ఉంటుంది. ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకి కర్నూల్ సుమారుగా 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చేనేత వికాస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాదిగుండు శివ, నందవరం మండలం నాయకులు ఇమామ్, ప్రసాద్, గోనెగండ్ల మండలం నాయకులు జానీ, ఫణి, మున్న, నవీన్, నాసీర్, ఉదయ్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు వేసి ఇంట్లో ఎలా కూర్చుంటారు, నిలదీయాల్సిన బాధ్యత మీకు లేదా?



**ఆలూరు, (జనస్వరం) :** ఓట్లు వేసి ఇంట్లో ఎలా కూర్చుంటారు, నిలదీ యాల్సిన బాధ్యత మీకు లేదా అని చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామ ప్రజలతో కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయ కులు తెర్నేకల్ వెంకప్ప సమావేశం నిర్వహించారు. రోడ్లు, సిసి రోడ్లు (రంపురయ్య విధి), తాగునీరు సమస్యల పైన నేమకల్లు ప్రజలతో చర్చిం చారు. ఇంతవరకు ఒక్క పని కూడా జరగలేదు అని అక్కడున్న పెద్దలు, మహిళలు చెప్పారు. నవరత్నాలు దేవుడెరుగు ముందు మౌలికసదు పాయాల మీద దృష్టి సారించండి. వైయస్సార్ సిపి ప్రభుత్వంలో ఏ సర్పంచ్ సంతోషంగా లేడు. గ్రామాల్లో కాంక్రీట్ రోడ్లు వేయడానికి సర్పంచులు, అధికారులు భయపడుతుంటే (బిల్లులు ఎక్కడ కాలగర్భంలో కలిసి పోతాయని) అలాంటిది ప్రాజెక్టులు కడతారా? గ్రామానికి వచ్చే నిధులు కూడా మీరు ఓట్ల రాజకీయం కోసం మళ్లిస్తున్నారు. గ్రామల అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా అని అన్నారు.

### శ్రీకాళహస్తిలో KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్య ల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY అనే కార్యక్రమం తొట్టంబేడు మండలం, చిట్టత్తూరు హరిజనవాడ గ్రామంలో జరిగింది. గ్రామంలో పర్యటించి ఇంటిటికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా డ్రైనేజీ కాలువ లు లేవు, ఇళ్ళ స్థలాలు స్మశాన వాటికలో ఇవ్వడం, త్రాగు నీరు సరిగా లేకపోవడం, చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేవు, అమ్మ వడి పథకం అర్హులైన చాలా మందికి అందలేదు, తదితర సమస్యలను వినుత దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యలను మండల అధికారులకు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా, సమస్యల పరి ష్కారం కొరకు జనసేన పార్టీ పోరాడుతుందని శ్రీమతి వినుత ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, నాయకులు మున్న, కరీం, ప్రమోద్, నితీష్ కుమార్, చందు చౌదరి, తేజా, రఫీ, వినోద్, కిషోర్ రెడ్డి, జనసైనికులు శ్రావన్, శివ, గణేష్, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులను మోసగించిన వైసీపీ ప్రభుత్వం



**అరకు, (జనస్వరం) :** అధికారంలో వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని జనసేన నాయకులు సాయిబాబా, దురియా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆనాడు ఉద్యోగులకు హామీ ఇచ్చిన ఈ వైసీపీ ప్రభుత్వం ఈనాడు మాట మార్చ దం సబబుకాదు అని, అధికారం లేనప్పుడు ఒక మాట, వచ్చాక మరో మాట మాట్లాడడం జగన్ రెడ్డి నైజం ఇదేనా అని, ఇది మోసపూరిత చర్యగానే జనసేన పార్టీ భావిస్తోందని, పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా జీతాలు పెరగాలి కానీ అందుకు విరుద్ధంగా జీతాలు తగ్గించడం ఉద్యోగాలను వంచనకు గురి చేయడం సరి కాదు. మండుటెండల్లో నిల బడి లక్షలాది మంది ఉద్యోగస్తులు నిలబడి నిరసన తెలపడం చాలా బాధ కలిగించిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన పాపానికి వేలాది మంది ఉద్యోగస్తులకు అక్రమంగా అరెస్టు చేయడం, లాఠీఛార్జి చేయడం దురదృష్టకరమని, ఇటువంటి ధోరణి జగన్ రెడ్డి పాలనలో చూస్తున్నా మని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి సిపిఎస్ ను రద్దు చేయాలి. లేనిపక్షంలో రానున్న రోజుల్లో వైయస్సార్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు వస్తుందని, ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, వారికి ఎల్లవేళలా అండదండగా ఉంటుం దని జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దురియా తెలిపారు.

## అధిక పన్నులు వసూలు చేస్తున్నారు

### పంచాయతీ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు

**చంద్రగిరి, (జనస్వరం) :** చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, రాయలచెరువు పంచాయితీలో అధిక పన్నులు వసూలు చేస్తున్నారని గ్రామస్థులు భాదతో జనసేన మండల అధ్యక్షులు సంజీవి హరికి విన్నవించుకోగా ఇదే విషయం చంద్రగిరి నియోజకవర్గ నాయకులు దేవర మనోహర దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా దేవర మనోహర్, పార్టీ శ్రేణులు ఆ పంచాయితీలో పర్యటించి గ్రామస్థుల దగ్గర నుండి వివరణ తీసుకొని అక్కడ నుండి గ్రామ సచివాలయంకి వెళ్లగా సచివాలయానికి తాళాలు వేయడంతో అక్కడి నుండి పాదయాత్రగా కుప్పంభాధురు సచివాలయానికి చేరుకొని పంచాయితీ సెక్రటరీని కలిసి డ్రైనేజీ వ్యవస్థ లేకపోయినా, లైబ్రరీ లేకపోయినా వాటి పేరు చెప్పి 237 రూపాయలు వసూలు చేయవలసిన పన్నుని 400 రూపాయలుగా ప్రజల వద్ద నుండి దోచుకుంటారా అని అడిగి, తక్షణమే ఎక్కడ అవకతవకలు జరుగుతున్నాయో చూసి తగిన చర్యలు తీసుకోవాలని కోరి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, జిల్లా జనరల్ సెక్రెటరీ తులసి ప్రసాద్, మండల అధ్యక్షులు సంజీవి హరి, కిరణ్, ఆషా, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు బ్రహ్మాస్త్రం కిట్లు అందజేత

**విశాఖపట్నం (జనస్వరం) :** గాజువాకలో డిజర్ సొసైటీ అనాథ ఆశ్రమం పిల్లలకు బ్రహ్మాస్త్రం నాగు దాతల సహకారంతో 20 మంది అనాథలకు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్లులో 20 రకాల నిత్యావసర సరుకులు ఉన్నాయి. బ్రహ్మాస్త్రం నాగు మాట్లాడుతూ గాజువాకలో ఉన్న అన్ని అనాథ ఆశ్రమాలకు బ్రహ్మాస్త్రం కిట్లు ఇవ్వాలి అనే ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. నేటికి ఈ 20 మంది అనాథ పిల్లలతో కలిసి 188 మంది అనాథ పిల్లలకు మన గాజువాకలో ఉన్న అనాథ ఆశ్రమాలకు నేరుగా స్వయంగా వెళ్లి నేనే ప్రతి ఒక్క అనాథ పిల్లాడికి అందించడం జరిగిందన్నారు. అయితే ముందుగా గాజువాకలో ఉన్న అన్ని అనాథ ఆశ్రమాలకు బ్రహ్మాస్త్రం కిట్లు చేరవేసిన తరువాత వేరే నియోజకవర్గాల్లో అనాథ పిల్లలకు బ్రహ్మాస్త్రం కిట్లు మా బ్రహ్మాస్త్రం టీం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. మన గాజువాకలో నిస్సి ఆశ్రమం 53 మంది అనాథ పిల్లలకు స్ఫూర్తి అనాథ ఆశ్రమం 60 మంది పిల్లలకు జనరేషన్ యువ 50 మంది అనాథ పిల్లలకు నేడు డిజర్ సొసైటీ 20 మంది అనాథ పిల్లలకు ఇలా మరో 5 మంది పేదవారికి కిట్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం అంతా దాతల సహకారంతో చేస్తున్నామని సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జోహరాపురం వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కర్నూలు, (జనస్వరం) :** కర్నూలు పాత నగరం నుండి జోహరాపురంను కలిపే వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కర్నూల్ నగరంలోని జోహరాపురం వంతెన నిర్మాణ పనులను జనసేన పార్టీ కర్నూలు జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు పవన్ కుమార్ మాట్లాడుతూ 2018లో గత టిడిపి ప్రభుత్వం హయాంలో జోహరాపురం వంతెన నిర్మాణం పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దుర్మార్గమైన విషయం అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2019లో జోహరాపురం వంతెన నిర్మాణం పనులపై వైసీపీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కర్నూలులో నిరసన కార్యక్రమం చేపట్టిన ఇప్పటికీ ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే జోహరాపురం వంతెన నిర్మాణం పనులకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాలిక్, మహబూబ్, శశావల్లి పాల్గొన్నారు.

## దర్శనం మొగలయ్యని సన్మానించిన తెలంగాణ జనసేనపార్టీ నాయకులు



**తెలంగాణ, (జనస్వరం) :** అనాది గొంతుకు అపురూపమైన స్పందన తెలంగాణ జాతి రత్నం మొగులయ్యని వారి స్వగ్రామం అయినటు వంటి అవుసలికుంట, అచ్చంపేట నియోజకవర్గం, నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్లి మర్యాదపూర్వకంగా స్వయంగా కలిసినటువంటి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ జనసేన జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మణ్ గౌడ్ పాల్గొని జనసేన నాయకులకు, జనసైనికులకు దిశా నిర్దేశం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం సెక్ర టరీ ముకురాల కృష్ణ, జనసేన పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ జానీ, జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థి విభాగం కో–ఆర్డినేటర్ శరత్ గౌడ్, పాలమూరు నియోజకవర్గ నాయకులు పి.ఆర్.రాఘవేంద్ర, వనపర్తి జిల్లా, నియో జకవర్గ నాయకులు ముకుంద నాయుడు, ఎమ్ రెడ్డి రాకేష్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు కురుమన్న, బారిగారి రాజేందర్, కోడిగంటి సాయి, సూర్య, రాజు నాయక్, రాజేష్ గౌడ్, లింగం నాయక్, రమేష్, సర్వర్, అన్వేష్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, కళ్యా ణ్ గిరి, శ్రీకాంత్, శివ, గౌరవ్, వెంకటేష్, రోహిత్, శివ పాల్గొన్నారు.

# సజ్జల పనికిరాని సలహాల వల్లే రాష్ట్రం సర్వనాశనం

**గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు**



గుంటూరు, (జనస్వరం) : రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా రాష్ట్ర సలహాదారుల వ్యవస్థ మారిందని, పరిపాలనలో ఎలాంటి అనుభవం లేని ఎటువంటి అర్హత లేని వారిని సలహాదారులుగా పెట్టుకొని వారికి కోట్లాది రూపాయల ప్రజల ధనాన్ని అప్పనంగా కట్టబెడుతున్నారని, ఆ కోవలోనే ప్రభుత్వ ముఖ్య సలహాదారుడిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇస్తున్న పనికిరాని సలహాల వల్లే రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకొని సర్వనాశనం దిశగా పయనిస్తోందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా సంభందిత శాఖా మంత్రి కానీ అధికారులు కానీ మాట్లాడరని ప్రతీదానికి తగుదునమ్మా అంటూ కేవలం సలహారుడిగా మాత్రమే ఉన్న సజ్జల ముందుకొస్తున్నారని అలాంటప్పుడు క్యాబినెట్ మొత్తాన్ని రద్దు చేసి సకల శాఖా మంత్రిగా సజ్జలని నియమిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. బుద్ధి మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్న వైసీపీ నేతల తీరుతో పరిపాలన గాడి తప్పిందని, దీంతో రాష్ట్రంలో సామాన్యులు మొదలుకొని వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు ఇలా ఏ వర్గ ప్రజలు కూడా సంతోషం గా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం సమస్యలతో సతమతం అవుతుంటే ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి గడప దాటకుండా పబ్జీ ఆటలో తలమునకలై ఉన్నారని దుయ్యబట్టారు. వైసీపీ నేతలు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని, విద్యుత్ బకాయిలు 30 కోట్లు కూడా కట్టే స్థితిలో లేని పాలకులు రాష్ట్రాన్ని అంధకారం దిశగా తీసుకువెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పీఆర్సీ విషయంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సమస్యలను పరిష్కరించ కుండా మొదటి నుంచి ఉద్యోగులతో బెదిరింపు ధోరణితో వ్యవహించ టం వల్లే సమస్య మరింత జటిలమైందన్నారు. ప్రభుత్వ నియంతృత్వానికి తోడు ఉపాధ్యాయులపై, ఉద్యోగులపై తీవ్రస్థాయిలో వైసీపీ సోషల్ మీడియా వేదికగా అసత్య, విష ప్రచారాలు చేయించి వారిని మానసికక్షోభకు గురిచేసారని, వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వా నికి ప్రజలకు వారధిలాంటి ఉద్యోగులపై ఇలాంటి కక్షపూరిత ధోరణితో ముందుకు వెళ్ళటం రాష్ట్రానికి మంచిది కాదని, ఇప్పటికైనా ముఖ్య మంత్రి జగన్ తన కార్యాలయ అజ్ఞాతవాసాన్ని వీడి బయటికి వచ్చి సమస్య లను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఉద్యమానికి ఎప్పుడు అవసరం వచ్చినా జనసేన పార్టీ సిద్ధంగా ఉందని, ప్రభుత్వ అరాచక పాలనపై త్వరలోనే ప్రణాళికాబద్ధమైన పోరాటాలకు జనసేన సమాయ త్తం అవుతుందని గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, నారదాసు ప్రసాద్, నక్కల వంశీ, ఆళ్ళ హరి, యడ్ల మల్లి, శీలం మోహన్, శిఖా బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి**



అనంతపురం, (జనస్వరం) : తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమ స్ఫూర్తి అద్భుతమని ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిచి ఉద్యోగుల సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించాలని జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యోగుల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎందుకు మొండిగా వ్యవహరిస్తున్న అర్థం కావడం లేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడ చేసిన తప్పే ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. పొరుగు సేవలు ఒప్పంద, బేసిక్ ఉద్యోగుల సమస్యలను నాడు చంద్రబాబు నాయుడు, నేడు జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అప్పట్లో బాబు వస్తే జాబు వస్తుందని నమ్మబలికి తనకు అధికారం అప్పగిస్తే 1.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు మాట తప్పారన్నారు. నేడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తూనే ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మబలికి మాట తప్పుడు అన్నారు. చంద్రబాబు నాయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిలు ఇద్దరూ ఒకటేనని ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఇచ్చిన మాట కోసం కట్టుబడి నిలబడే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఉద్యోగులు, నిరుద్యోగులు బాసటగా నిలిస్తే వారి సమస్యలని నిజాయితీగా పరిష్కరిస్తారు అన్నారు. ఉద్యోగులు నిరుద్యోగులకు ఎప్పుడు జనసేన అండగా నిలుస్తుందని.. చలో విజయవాడలో ఉపాధ్యాయ ఉద్యోగులు చూపిన ఉద్యమ స్ఫూర్తి వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతోందన్నారు.

# నర్సీపట్నంను జిల్లా కేంద్రంగా చేయాలి

**నర్సీపట్నం, (జనస్వరం) :** నియోజకవర్గ ఇంఛార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం సిబిఎన్ కాంపౌండ్ నుండి పెద్ద బొడ్డేపల్లిసెంటర్ వరకు నర్సీపట్నం జిల్లా కేంద్రం చేయాలంటూ నినాదాలు చేస్తూ నర్సీపట్నం టౌన్ లో నాలుగు మండల అధ్యక్షులు సమక్షంలో బైక్ ర్యాలీ చేసి మెయిన్ రోడ్డు పై మానవహారంగా ఏర్పడి పెద్ద ఎత్తున నర్సీపట్నంను జిల్లా కేంద్రం చేయాలంటూ జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నాం అని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ ప్రతి పార్లమెంటు నియోజకవర్గమునకు ఒక జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రక్రియను మేము జనసేన తరపున స్వాగతిస్తున్నాం కానీ ఆ పార్లమెంటు పరిధిలో అనకాపల్లి ఇప్పటికే విశాఖ పరిధిలో ఉన్నందున నర్సీపట్నంలో జిల్లా కేంద్రంగా గుర్తించమని ముఖ్యముగా బ్రిటిష్ కాలం నుండి నర్సీపట్నం మేజర్ రెవెన్యూ డివిజన్ గా ఉన్నది. ఏజెన్సీ ముఖద్వారముగా అభివృద్ధికి ఇంకా ఆస్కారం ఉన్నది. విశాఖ జిల్లా తరువాత ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణము నర్సీపట్నం. ఇచ్చట ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ప్రభుత్వ బిల్డింగులలోనే ఉన్నాయి. ఎక్కడా ప్రైవేటు స్థలంలో లేవు జిల్లా ఆఫీసులు పెట్టుకొనుటకు విశాలమైన గవర్నమెంట్ ప్రాంగణాలు ఉన్నాయి. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో నర్సీపట్నం ప్రాంతం అన్ని మండలాలకు మధ్యస్తంగా ఉంటుంది. నర్సీపట్నం ప్రాంతం ఒక చరిత్ర కలిగిన ప్రదేశము అల్లూరి సీతారామరాజు నడయాడిన నేల ఈ ప్రాంత ప్రజలు మనోభావాలను గౌరవిస్తూ నర్సీపట్నం జిల్లా కేంద్రంగా చేస్తూ అల్లూరి సీతారామరాజు నర్సీపట్నం జిల్లాగా చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టడం జరిగిందని జనసేన పార్టీ తరఫున విశాఖపట్నం కలెక్టర్ కి నర్సీపట్నం జిల్లా కేంద్రంగా చేయాలంటూ వినతిపత్రం విశాఖపట్నంలో జనసేన నాయకులు సమక్షంలో అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అధ్యక్షుడు ఊది చక్రవర్తి, టౌన్ నాయకులు పంచద హరినాథ్, గుండు గోగుల శ్రీనివాస్, ఎర్ర ఈశ్వర రావు, గూడుపు తాతబాబు, మల్లాడి శ్రీను, బైన మురళి, మంగళ భాస్కర్, కొత్తకోట రామ్ శేఖర్, వెలగ అప్పలనాయుడు, గుర్రాల పవన్, అరుణ్ కుమార్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జనసేన పూర్తి మద్దతు

**నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్**

నెల్లూరు, (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసనకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు జనసేనపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల న్నారు. అధికారం చేపట్టిన వారంలోనే %జూూ% రద్దు ఏమైంది?? తప్పుడు లెక్కలతో లెక్కలు నేర్పించే ఉపాధ్యాయులకే దొంగ లెక్కలతో అడ్డంగా దొరికిన ఇంకా మసిపూసి మారేడుకాయ చెయ్యాలనుకోవడం అనేది జరిగేది కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఉద్యోగులు రోడ్లపైకి వచ్చారని, విజయవాడలో గురువారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేపట్టిన నిరసనతో ఐనా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్చలు జరపాలని కోరారు. ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, సొంత లాభం కోసం జగన్ మోహన్ రెడ్డి జిల్లాల విభజన చేయడం జరిగిందని, ఇలా కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా గూడూరు నియోజకవర్గాన్ని శ్రీ బాలాజీ జిల్లాలో కలపడం వల్ల జిల్లా కేంద్రం ఐన తిరుపతికి సుమారు 100 కి. మీ వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. కాబట్టి గూడూరును శ్రీ బాలాజీ జిల్లాల్లో కలపకుండా, నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి లేకపోతే పాత గూడూరు డివిజన్‌లోని అన్ని నియోజకవర్గాలను కలిపి జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు మోహన్, రాజశేఖర్, కోటి, శివ, సాయి, సంతోష్, శంకర్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl